నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 21-5-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 243 పేజీలు: 4 వెల: రూ.1/-

తెలంగాణ పోలీసులపై మంత్రి కేటీఆర్ ప్రశంసలు

హైదరాబాద్ , మే 20: తెలంగాణ పోలీసులపై మంత్రి కేటీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. కరోనా కష్టకాలంలోనూ విరామం లేకుండా పని చేస్తున్నారని కొనియాడారు. కరోనా నివారణకు వినియోగించే మెడిసిన్స్, ఆక్సిజన్ సిలిండర్లను బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూ, తమ వంతు కృషి చేస్తున్నారని కేటీఆర్ ట్వీట్ చేశారు. కరోనా సెకండ్ కరోనా మెడిసిన్స్‌ను బ్లాక్‌లో అమ్ముతున్న వారిపై 128 కేసులు నమోదు చేశారని, 258 మందిని అదుపులోకి తీసుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్ దందా చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయాలనుకుంటే 100కు డయల్ చేయొచ్చు. లేదా తెలంగాణ డీజీపీకి ట్వీట్ చేయాలని మంత్రి కేటీఆర్ సూచించారు

కేరళ సీఎంగా పినరయి విజయన్ ప్రమాణస్వీకారం

తిరువనంతపురం, మే 20: కేరళ ముఖ్యమంత్రిగా పినరయి విజయన్ ప్రమాణస్వీకారం చేశారు. విజయన్ సీఎంగా ప్రమాణం చేయడం వరుసగా ఇది రెండోసారి. విజయన్ చేత గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రమాణస్వీకారం చేయించారు. సీఎంతో పాటు 21 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) నాయకులతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఇక కేబినెట్‌లో చేరిన వారంతా అందరూ కొత్తవారే. ఈ సందర్భంగా సీఎం విజయన్‌తో పాటు మంత్రులకు గవర్నర్, ఇతర ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

మనోధైర్యమే అసలైన మందు : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మే 20: మనోధైర్యమే అసలైన మందు అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా బాధితలకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గురువారం జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలను సందర్శించి కొవిడ్ రోగులను పరామర్శించారు. వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మంత్రి కరోనా రోగులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కొవిడ్ రోగులకు అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వం అందుబాటులో ఉంచాయన్నారు.

ఎట్టి పరిస్థితిలోను మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తూ మాస్క్ వేసుకొని భౌతిక దూరం పాటించటం వల్ల కరోనాను కట్టడి చేయవచ్చన్నారు. ఒకవేళ కోవిడ్ వచ్చినా వెంటనే వైద్యం తీసుకొని హోం ఐసోలేషన్ లో ఉంటే త్వరగా బయట పడతారన్నారు.

లాక్ డౌన్‌తో మంచి ఫలితాలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దవాఖానల్లో డాక్టర్లు, నర్సులు, టెక్నీషియన్ లు, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు చాలా బాగా పని చేస్తూ రోగులకు సేవలు చేస్తున్నరని కొనియాడారు.

చరిత్రలో నేటినిజం

కామారెడ్డి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను తనిఖీ చేసిన మంత్రి

కామారెడ్డి, మే 20: కొవిడ్ చికిత్స పొందుతున్న వారి దగ్గరికి ఎప్పటికప్పుడు వెళ్తూ వైద్య సిబ్బంది మనోధైర్యం కల్పించాలని డాక్టర్లు, నర్సులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు. గురువారం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను మంత్రి తనిఖీ చేశారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ..మీరు అందిస్తున్న చికిత్స కంటే మీరు కల్పించే భరోసాతోనే బాధితులు త్వరగా కోలుకుంటారని మంత్రి అన్నారు.అలాగే కొవిడ్ వార్డులో విధుల్లో ఉన్నవారు ఐదుగురు పేషంట్స్ కి ఒకరు బాధ్యులుగా ఉండాలన్నారు. అలా ఐదుగురికి ఒకరు మానిటరింగ్ చేయడం వల్ల పేషంట్ పరిస్థితి కచ్చిత అంచనా మీకు తెలుస్తుందన్నారు. ప్రతి గంటకు ఒక్కసారి పేషంట్ కండిషన్ రికార్డ్ చేయాలని సూచించారు.

ప్రతి రోజు పేషంట్స్ హెల్త్ రిపోర్ట్‌ను జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, కామారెడ్డి కలెక్టర్ డా.శరత్, ఎస్పీ శ్వేత, డీఎంహెచ్ఓ, తదితరులు ఉన్నారు.

ప్రధానితో భేటీ : సీఎంల స్థాయి దిగజార్చారని దీదీ ఫైర్!

న్యూఢిల్లీ, మే 20: ప్రధాని నరేంద్ర మోదీతో భేటీల్లో ముఖ్యమంత్రులను అన్నింటికీ తలలూపే తోలుబొమ్మల స్థాయికి దిగజార్చారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ గురువారం ఆరోపించారు. కొవిడ్-19 పరిస్థితిపై చర్చించేందుకు పది రాష్ట్రాల అధికారులు, సీఎంలతో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న అనంతరం దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధానితో కొవిడ్-19పై జరిగే సమావేశాల్లో ముఖ్యమంత్రులను కనీసం మాట్లాడేందుకూ అనుమతించడం లేదని ఆరోపించారు.సీఎంలను మాట్లాడేందుకు అనుమతి ంచకపోతే ఇక వారిని ఎందుకు పిలిచారని ఆమె ప్రశ్నించారు. ప్రధానితో భేటీల్లో మాట్లాడేందుకు అనుమతించక పోవడంపై అన్ని రాష్ట్రాల సీఎంలు నిరసన తెలపాలని దీదీ పిలుపు ఇచ్చారు. దేశంలో కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని ఈ సమావేశంలో ప్రధాని వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ అలాగైతే దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో మహమ్మారి బారినపడి ప్రజలు ఎందుకు మరణిస్తున్నారని దీదీ నిలదీశారు. సీఎంలతో ప్రధాని సమావేశం దారుణంగా విఫలమైందని ఇది సీఎంలను అవమానించేలా ఉందని ఆమె పేర్కొన్నారు.

స్టెరాయిడ్స్ తక్కువగా తీసుకోవాలి : కేంద్ర మంత్రి హర్షవర్ధన్

హైదరాబాద్ , మే 20: బ్లాక్ ఫంగస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ దేశ ప్రజలకు కీలక సూచనలు చేశారు. స్టెర్టాయిడ్స్ తక్కువగా తీసుకోవాలని కోరారు. కరోనా దుష్ప్రభావాలను నివారించేందుకు ప్రజలు అధిక మోతాదులో స్టెరాయిడ్స్ తీసుకుంటున్నారని, వారికి తక్కువ మొత్తంలో ఇవ్వాలని వైద్యులకు సూచించారు. తద్వారా దేశవ్యాప్తంగా మ్యూకోర్‌మైకోసిస్ (బ్లాక్ ఫంగస్) తగ్గుముఖం పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొవిడ్ బాధితులకు చికిత్సలు చేసే సమయంలో వైద్యులు ఐసీఎంఆర్ మార్గదర్శకాలు పాటించాలని కోరారు. చికిత్స నియమాలను విస్మరించడం వల్లే కొవిడ్‌కు సంబంధించిన సమస్యలు దేశవ్యాప్తంగా వస్తున్నాయన్నారు. కరోనాను నియంత్రించేందుకు సైతం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో అడుగడుగునా తనిఖీలు.. వాహనాలు సీజ్

హైదరాబాద్ , మే 20: కరోనా వైరస్ కట్టడికి విధించిన లాక్‌డౌన్ ఆంక్షలను పోలీసులు కఠినంగా అమలు చేస్తున్నారు. డీజీపీ మహేందర్ రెడ్డి హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. మొత్తం 330 తనిఖీ కేంద్రాల్లో పోలీసులు ఉదయం 10 గంటల తర్వాత తనిఖీలు చేపట్టారు. అనవసరంగా రోడ్లపైకి వస్తున్న వాహనాలను పోలీసులు సీజ్ చేస్తున్నారు. ఆస్పత్రుల నుంచి దృవీకరణ పత్రాలు ఉన్న వారికే అనుమతి ఇస్తున్నారు. రాష్ట్రంలో లాక్‌డౌన్‌ను ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించిన విషయం తెలిసిందే.

కమల్ హాసన్‌కు మరో షాక్ : ఎంఎన్ఎంను వీడిన కుమార్ వేల్

చెన్నై, మే 20: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన కమల్ హాసన్ కు మరో షాక్ ఎదురైంది. ఎంఎన్ఎం కీలక నేత సీకే కుమారవేల్ పార్టీని వీడారు. హీరో ఆరాధన, వ్యక్తి పూజను వ్యతిరేకిస్తూ పార్టీకి గుడ్ బై చెబుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎం ఒక్క సీటు కూడా గెలుపొందలేదు.ఇక కోయంబత్తూర్ (సౌత్) నుంచి ఎంఎన్ఎం అధినేత కమల్ హాసన్ సైతం ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఎన్నికల ఫలితాల అనంతరం పలువురు నేతలు కమల్ పార్టీని వీడారు. వ్యక్తిగత కారణాలను సాకుగా చూపి ఎంఎన్ఎం ఉపాధ్యక్షుఎడు ఆర్ మహేంద్రన్, ప్రధాన కార్యదర్శి సంతోష్ బాబు, పద్మ ప్రియ పార్టీని వీడారు.

టీకాల వృథాను ఆపాలి : అధికారులతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మే 20: కరోనాకు వ్యతిరేకంగా సాగుతున్న వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో టీకాల వృథాను ఆపాలని ప్రధాని నరేంద్ర మోదీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన పది రాష్ట్రాలకు చెందిన 54 జిల్లాల అధికారులతో వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. సందర్భంగా కరోనా కట్టడి తీసుకుంటున్న చర్యలను, ప్రణాళికలను అధికారులు మోదీకి వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో కరోనా కట్టడి చర్యలపై ప్రధాని ఆరా తీశారు. భేటీలో ఛత్తీస్‌గఢ్, హర్యానా, కేరళ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, రాజస్థాన్, బెంగాల్ అధికారులు పాల్గొన్నారు.

అనంతరం ప్రధాని మాట్లాడుతూ వందేళ్లలో వచ్చిన అతిపెద్ద విపత్తు కరోనా అన్నారు. కరోనా వైరస్ కారణంగా జిల్లా అధికారులు.. తమ విధులు నిర్వర్తించటం సవాల్?గా మారిందన్నారు. అందుబాటులో ఉన్న వనరులతో మహమ్మారిపై పోరాడాలన్నారు. కరోనా వైరస్ ఉత్పరివర్తనం చెంది వ్యాప్తి చెందుతోందన్నారు. వైరస్‌పై విధానాలు, వ్యూహాలు నిత్యం మార్చుకోవాలని చెప్పారు. మ్యుటెంట్ల నేపథ్యంలో యువత, చిన్నారులపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. కరోనా బారినపడిన యువత, చిన్నారుల వివరాలు సేకరించాలని చెప్పారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వాడుకోవాలన్నారు.

ఈ సందర్భంగా వ్యాక్సిన్ వృథాపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని.. టీకా వృథాను ఆపడం అత్యంత ముఖ్యమన్నారు. ఒక్కో డోసు వృథా.. ఒక జీవితానికి రక్షణ కల్పించే అవకాశం వృథా అయినట్టేనన్నారు. వ్యాక్సిన్ వృథాను అరికట్టాలని, పట్టణ.. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులంతా పర్యవేక్షించాలని కోరారు. రాష్ట్రాలకు వ్యాక్సిన్ల సరఫరాపై స్పందిస్తూ ఆరోగ్య మంత్రిత్వశాఖ 15 రోజుల పాటు టీకాలకు సంబంధించిన సమాచారం రాష్ట్రాలకు అందిస్తుందని, వ్యాక్సినేషన్‌లో సహాయపడుతుందన్నారు.

ప్రజలు తమ జీవనాన్ని సులభతరం చేసేందుకు ఉచిత రేషన్, ఇతర నిత్యావసర సామగ్రి అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కోరారు. ప్రాణాలు కాపాడడడంతో పాటు ప్రతి వ్యక్తి జీవన సౌలభ్యం తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. పేదలకు ఉచిత రేషన్ సౌకర్యాలు ఉండాలని, నిత్యావసర సరుకులు నల్లబజారుకు తరలించకుండా చూడాలన్నారు. ఇవన్నీ పోరాటంలో గెలిచేందుకు, ముందుకు సాగేందుకు అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు.

కరోనా సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు: గవర్నర్

న్యూఢిల్లీ, మే 20: దేశ వ్యాప్తంగా కరోనా సంక్షోభం కొనసాగుతోందని.. కరోనా ప్రభావం ఆర్థిక రంగంపై తీవ్రంగా ఉందన్నారు ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గవర్నర్ ఉభయ సభలనుద్దేశించి వర్చువల్ విధానంలో ప్రసంగించారు. ఆర్థిక వ్యవస్థపై కొవిడ్ ప్రభావం పడినా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 95శాతం హామీలు పూర్తి చేశామన్నారు. కరోనా సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని గవర్నర్ తెలిపారు. కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీకి ప్రైవేట్ ఆస్పత్రుల్లో 50 శాతం బెడ్లు కేటాయించామని వెల్లడించారు. నవరత్నాలు ద్వారా లబ్ధిదారులకే నేరుగా సాయం అందుతోందన్నారు.

వ్యవసాయరంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని.. రైతులకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని.. అమూల్‌తో ఒప్పందంతో పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యా కానుక, అమ్మఒడి, గోరు ముద్ద పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేదలకు రెండు విడతల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్నారని.. స్పందన ద్వారా ప్రజల సమస్యల్ని పరిష్కరిస్తున్నామన్నారు. విద్యాశాఖకు రూ.25, 714కోట్లు.. జగనన్న వసతి దీవెన కింద రూ.1049 కోట్లు.. జగనన్న విద్యా దీవెన కోసం రూ.4,879కోట్లు.. 44.5 లక్షలమంది తల్లులకు జగనన్న అమ్మఒడి అందిస్తున్నామన్నారు. మనబడి నాడు నేడు కింద 15,717 స్కూళ్ల ఆధునీకరణకు రూ.3,948 కోట్లు కేటాయించామన్నారు. రూ.1,600 కోట్లతో 36.8 లక్షల మందికి జగనన్న గోరుముద్ద అందిస్తామని తెలిపారు. జగనన్న విద్యా కానుక ద్వారా 47లక్షల మందికి కిట్‌లు అందించామని గవర్నర్ విశ్వభూషణ్ తెలిపారు.

రాష్ట్రంలోని 3 ప్రధాన ఇండస్ట్రియల్ కారిడార్లలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహకాలు.. విజయనగరంలో భోగాపురం ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తున్నామన్నారు గవర్నర్. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎయిర్‌పోర్టును ప్రారంభించాం. రాష్ట్రంలో 6 పోర్టులు, 2 ఫిషింగ్ హార్బర్లను రెండు విడతల్లో అభివృద్ధి చేస్తామని గవర్నర్ అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద 87,74,674 మంది మహిళలకు 6792.21 కోట్లు కేటాయించామన్నారు.వైఎస్ఆర్ సున్నా వడ్డీ కింద 8.78 లక్షల మహిళా సంఘాలకు రూ.1399.79 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 45 నుంచి 60 మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహళలకు 4604.13 కోట్లు కేటాయించాం. పరిశ్రమల్లో 75 శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు లభించేలా చట్టం చేశామని గవర్నర్ వివరించారు.

శుక్రవారంతో ముగియనున్న ఐఎన్ఎస్ రాజ్‌పుత్ సేవలు

హైదరాబాద్ , మే 20: భారత నౌకాదళానికి చెందిన తొలి విధ్వంసక నౌక ఐఎన్ఎస్ రాజ్‌పుత్ అద్భుత శకం ముగింపునకు వచ్చింది. దేశ సేవ నుంచి ఆ నౌకను శుక్రవారం తప్పించనున్నారు. కషిన్ తరగతికి చెందిన ఐఎన్ఎస్ రాజ్‌పుత్‌ను గత యూఎస్ఎస్ఆర్ నిర్మించింది. 1980 మే 4వ తేదీన ఆ నౌక నౌకాదళంలో చేరి, 41 ఏళ్లగా అద్భుత సేవలు అందిస్తోంది. విశాఖ నావల్ డాక్‌యార్డులో జరిగే కార్యక్రమంలో ఈ నౌకను లాంఛనంగా విధుల నుంచి విరమింపజేస్తారు. కొవిడ్‌ను దృష్టిలో ఉంచుకుని, కార్యాలయ అధికారులు, నావికుల హాజరు మధ్య అతి ముఖ్యమైన చిన్న కార్యక్రమం నిర్వహిస్తారు.

ఐఎన్ఎస్ రాజ్‌పుత్‌ను మైకోలైవ్‌లోని (ప్రస్తుత ఉక్రెయిన్) "61 కమ్యునార్డ్స్ షిప్‌యార్డు"లో నిర్మించారు. ఈ నౌకకు తొలుత పెట్టిన రష్యన్ పేరు 'నాదేజ్నీ'. దీని అర్థం 'ఆశ'. నౌక నిర్మాణాన్ని 1976 సెప్టెంబరు 11న ప్రారంభించి, 1977 సెప్టెంబరు 17న వినియోగంలోకి తీసుకొచ్చారు. జార్జియాలోని పోతిలో, 1980 మే 4న ఈ నౌక పేరును ఐఎన్ఎస్ రాజ్‌పుత్‌గా మార్చారు. అప్పుడు యూఎస్ఎస్ఆర్‌లో భారత రాయబారిగా ఉన్న శ్రీ ఐ.కె.గుజ్రాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐఎన్ఎస్ రాజ్‌పుత్ తొలి కమాండింగ్ అధికారి కెప్టెన్ గులాబ్ మోహన్‌లాల్ హీరానందానీ. ఈ నాలుగు దశాబ్దాల కాలంలో పశ్చిమ, తూర్పు నౌకాదళాలలో ఈ ఓడ అద్భుతమైన దేశ సేవ చేసింది.

భారత సముద్ర జలాల ప్రయోజనాలు, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి "రాజ్ కరేగా రాజ్‌పుత్" నినాదంతో, ఐఎన్ఎస్ రాజ్‌పుత్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తతో వ్యవహించారు. దేశ రక్షణ లక్ష్యాలతో చేపట్టిన అనేక ఆపరేషన్లలో ఐఎన్ఎస్ రాజ్‌పుత్ పాల్గొంది. ఐపీకేఎఫ్‌కు సాయం చేయడానికి శ్రీలంకకు చెందిన ఆపరేషన్ అమన్, శ్రీలంక తీరంలో గస్తీ విధుల కోసం ఆపరేషన్ పవన్, మాల్దీవుల పరిస్థితిని పరిష్కరించడానికి చేపట్టిన ఆపరేషన్ కాక్టస్, లక్షద్వీప్ వద్ద ఆపరేషన్ క్రోస్‌నెస్ట్ వంటివి వీటిలో కొన్ని. వీటికితోడు, అనేక ద్వైపాక్షిక, బహుళ దేశాల విన్యాసాల్లో ఈ నౌక పాల్గొంది. ఒక సైనిక రెంజిమెంట్ (రాజ్‌పుత్ రెజిమెంట్)కు అనుబంధంగా ఉన్న తొలి నౌక కూడా ఇదే.

తన 41 ఏళ్ల సేవల్లో 31 మంది కమాండింగ్ అధికారులను ఐఎన్ఎస్ రాజ్‌పుత్ చూసింది. చివరి కమాండింగ్ అధికారి 2019 ఆగస్టు 14న బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం సూర్యాస్తమయం కాగానే 'నావల్ ఎన్‌సైన్ అండ్ కమిషనింగ్ పెన్నెంట్' చివరిసారిగా అవనతం చేస్తారు. సేవల నుంచి నౌక నిష్క్రమణకు ఇది గుర్తు.

రూ. 900కు ఆర్టీపీసీఆర్ పరీక్ష

చెన్నై,మే 20: కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తితో తమిళనాడు ప్రభుత్వం ప్రైవేట్ లేబొరేటరీలు నిర్వహించే ఆర్టీపీసీఆర్ పరీక్షకు వసూలు చేసే చార్జీని రూ 900కు తగ్గించింది. తమిళనాడులో ఇప్పటివరకూ ఏడు బ్లాక్ ఫంగస్ కేసులు వెలుగుచూడటంతో దీన్ని నోటిఫైడ్ డిసీజ్ గా ప్రభుత్వం గుర్తించింది.

ఇక రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో 34,875 తాజా పాజిటివ్ కేసులు నమోదవగా, 365 మంది మహమ్మారి బారినపడి మరణించారు. తమిళనాడులో ఇప్పటివరకూ కరోనా వైరస్ తో 18,734 మంది ప్రాణాలు కోల్పోయారు.

టీకా డోసుల అందుబాటుపై జూన్ 15 వరకు రాష్ట్రాలకు కేంద్రం ముందస్తు సమాచారం

హైదరాబాద్ , మే 20: సరళీకరించిన వేగవంతపు మూడోదశ టీకాల కార్యక్రమం అమలు చేయటం మే 1 న ప్రారంభమైంది. ఈ వ్యూహంలో భాగంగా కేంద్ర ఔషధ ప్రయోగశాల ఆమోదం పొందిన టీకా తయారీదారులనుంచి 50% డోసులు భారత ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, మిగిలినవి అంతకు ముందులాగానే పూర్తిగా ఉచితంగా రాష్ట్రాలు తీసుకోవటానికి వీలుంది. ఇది కాకుండా ప్రతి నెలా కేంద్ర ఔషధ శాల ఆమోదం పొందిన 50% టీకా డోసులను రాష్ట్రప్రభుత్వాలు, ప్రైవేట్ ఆస్పత్రులు నేరుగా కొనుగోలు చేయవచ్చు.

నెలలో రెండు పక్షాలూ టీకా డోసుల అందుబాటుపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ముందస్తు సమాచారం అందజేస్తోంది. అదే విధంగా తయారీదారులనుంచి నేరుగా కొనుగోలు చేసుకోవటానికి వీలున్న డోసుల సమాచారం కూడా ఇస్తోంది. నిన్న రాష్ట్రాలు, జిల్లాల అధికారులతో కోవిడ్ పరిస్థితి మీద జరిగిన సమాలోచనల సందర్భంగా ప్రధాని ఈ విషయం ప్రత్యేకంగా వెల్లడించారు.

మే నెలలోను, జూన్ మొదటి పక్షంలోను అందుబాటులో ఉండే టీకా డోసుల (కొవాక్సిన్, కోవిషీల్డ్) కేటాయింపు సమాచారంతో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ మరోమారు రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖరాసింది. అందులో భారత ప్రభుత్వ ద్వారా ఉచితంగా అందే టీకాల పరిమాణాన్ని, నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఆస్పత్రులు కొనుగోలు చేసుకోవటానికి అవకాశమున్న పరిమాణాన్ని అందులో ప్రస్తావించింది. ఇలా ముందస్తు సమాచారం అందుబాటులో ఉండటం వలన రాష్ట్రాలు తగిన విధంగా తమ నిల్వలను సమర్థంగా నిర్వహించుకునే అవకాశముంటుంది.

రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు భారత ప్రభుత్వం ముందుగా అందజేసిన సమాచారం ప్రకారంమే 1 నుంచి జూన్ 15 వరకు రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు భారత ప్రభుత్వం ఉచితంగా 5,86, 29,000 అందజేస్తుంది. ఇవి కాకుండా టీకాల తయారీదారులనుంచి 4,87,55,000 డోసులు జూన్ ఆఖరులోగా రాష్ట్రాలు నేరుగా కొనుగోలు చేసుకోవటానికి అవకాశముంది.

ఈ విధంగా స్పష్టంగా కాలపట్టిక ప్రకారం జూన్ చివరి దాకా అందుబాటులో ఉండే టీకా డోసుల సంఖ్య తెలియటం వలన అందుబాటులో ఉన్న డోసులను సమర్థంగా వినియోగించుకునే వీలుంటుంది. ఈ విషయంలో రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ విధంగా సూచించటమైనది:

జిల్లావారీ కోవిడ్ టీకా కేంద్రంవారీగా టీకాలిచ్చే కార్యక్రమ ప్రణాళికను సిద్ధం చేయటం

ఈ సమాచారం పట్ల ప్రజలలో అవగాహన కల్పించటానికి అందుబాటులో ఉన్న బహుళ ప్రచార వేదికలను వాడకోవటం

రాష్ట్ర ప్రభుత్వ టీకా కేంద్రాలతోబాటు ప్రైవేట్ ఆస్పత్రుల టీకా కేంద్రాలు కూడా టీకాల కాలెండర్ ను కొవిన్ పోర్టల్ ప్రచురించటం ద్వారా అందరికీ ముందస్తు సమాచారం అందుబాటులో ఉంచటం

రాష్ట్రాలు, ప్రైవేట్ కోవిడ్ కేంద్రాలు ఏరోజుకారోజు కాలెండర్ ప్రకటించకూడదు

కోవిడ్ టీకా కేంద్రాల దగ్గర రద్దీ లేకుండా చూడాలి.

కోవిన్ పోర్టల్ లో నమోదు చేసుకోవటం సునాయాసంగా సాగిపో వాలి

రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాలు తమ అధికారులు జూన్ 15 వరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసేలా చూడాలనిఉ సూచించటమైనది. .

దేశంలో వ్యాధి బారిన పడే అవకాశం మెండుగా ఉన్నవారిని కాపాడేందుకు ఎంచుకున్న ఒక ఆయుధం – టీకాల కార్యక్రమం. అందుకే దీన్ని ఒక ఉన్నత స్థాయి బృందం క్రమం తప్పకుండా సమీక్షిస్తూ ఉంటుంది

ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రారంభమైన కొత్త ఎయిమ్స్‌లు రాష్ట్రాల్లో అధునాతన కొవిడ్ చికిత్సను అందిస్తున్నాయి

హైదరాబాద్ , మే 20: తృతీయ సంరక్షణ ఆసుపత్రుల లభ్యతలో అసమతుల్యతను పరిష్కరించడానికి మరియు దేశంలో వైద్య విద్యను మెరుగుపరచడానికి కేంద్రప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్వై) 2003 ఆగస్టులో ప్రకటించబడింది.

పలు రాష్ట్రాలలో నాణ్యమైన వైద్య విద్యను అందించేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ఈ పథకం ద్వారా కొత్త ప్రేరణ లభించింది. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద అనేక కొత్త ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 22 కొత్త ఎయిమ్స్ ఏర్పాటుకు ఆమోదం లభించింది, వీటిలో భోపాల్, భువనేశ్వర్, జోద్‌పూర్, పాట్నా, రాయ్ పూర్ మరియు రిషికేశ్‌లోని 6 ఎయిమ్స్‌లు ఇప్పటికే పూర్తిగా పనిచేస్తున్నాయి. మరో ఏడు ఎయిమ్స్‌లో ఓపీడీ సౌకర్యం మరియు ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యాయి. మరో ఐదు సంస్థలలో ఎంబీబీఎస్ తరగతులు మాత్రమే ప్రారంభమయ్యాయి.

ఈ ప్రాంతీయ ఎయిమ్స్‌లు పిఎంఎస్ఎస్వై క్రింద ఏర్పాటు చేయబడినవి లేదా స్థాపించబడుతున్నాయి. గత సంవత్సరం ప్రారంభంలో మహమ్మారి ప్రారంభం నుండి కొవిడ్ నిర్వహణలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించాయి. ఆరోగ్య మౌలిక సదుపాయాలు బలహీనంగా ఉన్న ప్రాంతాలకు వారు సేవలందిస్తున్నారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సహకారం గణనీయంగా మారుతుంది.

ఆదేశానికి అనుగుణంగా మితమైన మరియు తీవ్రమైన కొవిడ్ రోగులకు చికిత్సను అందించేందుకు పడకల సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా రెండవ వేవ్ యొక్క సవాలుకు కూడా అద్భుతంగా స్పందించారు.

2021 ఏప్రిల్ రెండవ వారం నుండి కొవిడ్ చికిత్స కోసం అంకితం చేయబడిన 1300 కి పైగా ఆక్సిజన్ పడకలు మరియు సుమారు 530 ఐసియు పడకలు ఈ సంస్థలలో చేర్చబడ్డాయి. ప్రజలకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆక్సిజన్ మరియు ఐసియు పడకల లభ్యత వరుసగా 1,900 మరియు 900. పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, 2021 ఏప్రిల్-మే నెలల్లో రాయ్‌బరేలి మరియు గోరఖ్‌పూర్‌లోని ఎయిమ్స్ నుండి కోవిడ్ చికిత్సా సౌకర్యాలు ప్రారంభించబడ్డాయి. ఇది ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్, బారాబంకి, కౌషాంబి, ప్రతాప్‌గఢ్, సుల్తాన్‌పూర్, అంబేద్కర్ నగర్, బస్తీ, సంత్ కబీర్ నగర్, మహారాజ్‌గంజ్, కుషినగర్, డియోరియా, బల్లియా, మౌ మరియు అజమ్‌గఢ్ వంటి మారుమూల జిల్లాల రోగులకు ముందస్తుగా సేవలు అందించడానికి సహాయపడ్డాయి.

పేద ప్రజలకు బ్రతుకు పై భరోసా కల్పిస్తాం టీఆర్ కే ట్రస్ట్

లాక్ డౌన్ లో కొనసాగుతున్న టీఆర్ కే సేవలు

ఆహార ప్యాకెట్లు పంపిణీ

రాజన్న సిరిసిల్ల మే, 20(నేటినిజం ప్రతినిధి): లాక్ డౌన్ లో టీఆర్ కే సేవలు నిరంతరం కొనసాగుతాయని టిఆర్ కే ట్రస్ట్ డైరెక్టర్ మొట్టలు మహేష్ అన్నారు .గురువారం 6వ రోజు కూడా వేములవాడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని వలస జీవులకు, కూలీలకు, ఆలయ పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి, అలాగే కరోనా బారిన పడి పలు ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్న బాధితులకు టి ఆర్ కె ట్రస్ట్ సభ్యులు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి.ఆర్.కె ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్ మాట్లాడుతూ లాక్ డౌన్ తో నిరుపేదలు తినడానికి బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ గారు లాక్‌డౌన్ ముగిసేంత వరకు అన్నదానం చేయాలనే గొప్ప ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం టి ఆర్ కె ట్రస్ట్ వర్కింగ్ టీం సభ్యుడు ఇప్పపూల వెంకటేష్ మాట్లాడుతూ లాక్ డౌన్ ఎన్ని రోజులు ఉంటే అన్ని రోజులు టి ఆర్ కె ట్రస్ట్ తరపున నిరుపేదలకు సహాయం అందించడానికి తాము ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ కె వర్కింగ్ టీం, ఎంక్వయిరీ టీం సభ్యులు పాల్గొన్నారు.



మానవీయతను మరిచిన ఉగ్రవాదం..!

(21 మే 'జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం' సందర్భంగా)

ప్రపంచ దేశాలన్నీ ఉగ్రవాద ఉచ్చులో అతలాకుతలం అవుతున్నాయి. మానవ వినాశనం, ఆస్తి నష్టం, సమాజ విచ్ఛిన్నం, దేశాభివృద్ధికి విఘాతంగా ఉగ్రవాదం విశ్వ మానవాళిని పట్టి పీడిస్తున్నది. ఉగ్రవాదానికి పర్యాయపదంగా హింసాత్మక ఘటనలు నిలుస్తున్నాయి. ఏ పేపరు చదివినా, ఏ దూరదర్శన్ చూసినా ప్రపంచంలో ఏదో ఒక మూలన భయానక ఉగ్రవాద హింసాత్మక ఘటనలు కనిపిస్తున్నాయి. మానవాళిని భయకంపితులను చేయడం, సమాజంలో హింసకు ఊతం ఇవ్వడం, రక్షక బలగాలతో నేరుగా సాయుధ పోరుకు సిద్ధం కావడం, మరణాలు మరియు క్షతగాత్రుల హాహాకారాలు చవిచూడడమే ఉగ్రవాదుల దుశ్చర్యగా తోస్తున్నది. దీనికి తోడుగా దేశ సరిహద్దులను దాటుతూ అక్రమంగా చొరబడడం, ఆయుధాల అక్రమ రవాణ, అమాయక ప్రజలను కాల్చి వేయడం, దేశాన్ని అస్థిర పరిచే ఆకృత్యాలకు పాల్పడడం, ప్రపంచ శాంతికి విఘాతం కలిగించడం, జాతి ఏకత – మత సామరస్యం – మానవీయతను వ్యతిరేకించడం, అంతర్గత కలహాలు సృష్టించడం లాంటి దేశ వ్యతిరేక లక్ష్యాలతో ఉగ్రవాదులు పని చేస్తుంటారు. ఉగ్రవాద వ్యతిరేక అంశాల పట్ల ప్రజల్లో, ముఖ్యంగ యువతలో చైతన్యంతో కూడిన అవగాహన కల్పించడం, సంఘవ్యతిరేక శక్తుల కట్టడి, ఉగ్రవాదం మిగిల్చే నష్టాలను మరియు దేశద్రోహ చర్యలను తెలియజేయడం లాంటి అంశాలను దేశ ప్రజలకు వివరించడానికి ప్రతి ఏటా 21 మే రోజున 'జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం' పాటించుట జరుగుతున్నది.

21 మే 1991న దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని యల్‌టిటిఈ ఉగ్రవాదులు మానవ బాంబుతో తమిళనాడు, శ్రీ పెరంబుదూరులో హత్య చేయడం జరిగింది. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా 21 మే రోజున జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం నిర్వహించుట జరుగుతున్నది. ఉగ్రవాదం మానవజాతికి మాత్రమే కాదు ప్రపంచ మానవీయతకే సవాళుగా నిలుస్తున్నది. జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం-2021 వేదికగా యువత సమక్షంలో 'ఆంటీ-టెర్రరిజమ్ ప్రతిజ్ఞ'ను కూడా చేయించడం జరుగుతుంది. భారతదేశంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు నిత్య సరిహద్దుల్లో చొరబడడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నకిలీ కరెన్సీ పంపిణి, ఆయుధాల అక్రమ రవాణా లాంటి పలు దేశ వ్యతిరేక చేష్టలు చేస్తున్నారు. 1993లో బాంబే అల్లర్లలో 260 మంది అమాయ ప్రజల మరణించడం మరియు 700 మంది గాయపడడం అత్యంత హేయమైన ఉగ్రవాద చర్యగా చరిత్రలో నిలుస్తున్నది. 2001 డిసెంబర్ 13న ఐదుగురు లష్కరే-తోయిబా ఉగ్రవాదులు పార్లమెంట్‌లోకి చొరబడి జరిపిన కాల్పుల్లో 9 మంది పోలీసులు మరియు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. 11 జూలై 2006న ముంబాయ్ రైళ్లలో 11 నిమిషాల్లోనే ఏడు బాంబులు పేల్చగా, 209 మంది ప్రాణాలర్పించడం మరియు 700 మందికి పైగా గాయపడడం జరిగింది. 26 నవంబర్ 2008న ముంబాయ్‌లో పాకిస్థానీ లష్కరే తోయిబా ఉగ్రవాదులు జరిపిన కాల్పులు మరియు బాంబు విస్ఫోటనాలలో 174 మంది మరణించగా 300లకు పైగా క్షతగాత్రులు గాయపడ్డారు. 14 ఫిబ్రవరి 2019న పుల్వామా దుర్ఘటనలో 40 మంది సిఆర్‌పియఫ్ బలగాలు తుది శ్వాస విడిచారు. ఈ దుర్ఘటనకు ప్రతిచర్యగా భారతీయ వాయు సేన పాకిస్థాన్‌లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నేల మట్టం చేసి, ధీటైన సమాధానం అవ్వడం జరిగింది.

ఇండియాలో ఇస్లామిక్ టెర్రరిజమ్, సెపరేటిస్ట్ టెర్రరిజమ్ మరియు లెఫ్ట్ వింగ్ టెర్రరిజమ్ అనే 3 వర్గాలు ఉన్నాయి. భారత దేశంలో 1970 – 2017 మధ్య కాలంలో జరిగిన 12,002 ఉగ్రవాదుల దాడులలో, 19,866 మంది మరణించగా, 30,544 మంది గాయపడడం జరిగిందనే వాస్తవాన్ని భారతీయులు తెలుసుకోవాలి. ఉగ్రవాదం అధికంగా ఉన్న దేశాల్లో అఫ్ఘానిస్థాన్, ఇరాక్, పాకిస్థాన్, నైజీరియా, సిరియా, యెమన్, సొమాలియా తరువాత ఇండియా ఉందని గమనించాలి.

ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా శాంతి మరియు మానవీయతల పట్ల సందేశం ఇవ్వడంతో పాటు ప్రజల్లో దేశభక్తి పెంపొందించడం, జాతీయ ఐక్యత, యువతలో ఉగ్రవాద వ్యతిరేక శిక్షణలు ఇవ్వడం, ఉగ్రవాద దుష్పరిణామాల వివరణ లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఉగ్రవాదానికి కులమతాలు లేవు. అవి రక్తపాతానికి మాత్రమే దారి తీస్తాయి. ఒకరు కాని సమూహం కాని పరాయి దేశం లేదా ప్రభుత్వానికి/దేశానికి వ్యతిరేకంగా జరిపే దాడిలో హత్యలు, హింస, దాడులు, దొంగతనాలు, రేపులు, కిడ్నాపులు, భీకర పోరాటాలు, బాంబులు వేయడం లాంటి పలు దేశద్రోహ చర్యలకు పాల్పడతారు. సుశిక్షితులైన ఉగ్రవాదులను గుర్తించి పట్టుకోవడం చాలా కష్టంతో కూడుకొని ఉంటుంది. ఉగ్రవాదం ఓ మహత్తర దైవ కార్యమనే భావనలో ఉగ్రవాదులు ఆత్మ బలిదానానికి కూడా వెనుకాడరు. ఉగ్రవాదులు సాధారణ జనంలో కలిసిపోయి, సరైన సమయంలో దాడి చేయడం జరుగుతుంది. అత్యాధునిక ఆయుధాల సులభ లభ్యత, జనాభా పెరుగుదల, రాజకీయ-సాంఘీక-సాంస్కృతిక- ఆర్థిక సమస్యలు, ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తులు, అవిద్య, అక్రమార్జన, పేదరికం, లంచగొండితనం, జాతిమత విభేధాలు, ఆర్థిక అసమానతలు, భాషాభేదాలు, మతం పేరున అంధ విశ్వాసాలు లాంటివి ఉగ్రవాదానికి కారణాలు అవుతున్నాయి. ఉగ్రవాదంతో ప్రజల్లో అభద్రతాభావం, భయం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టం, దేశం అస్థిరం కావడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయి. భారతదేశంలో ఉగ్రవాదులను మట్టుబెట్టుటకు పోలీసులు, ఇంటలిజెన్స్, మిలిటరీలతో పాటు ఉగ్రవాద వ్యతిరేక ప్రత్యేక శిక్షణలు పొందిన ఆంటీ-టెర్రరిజమ్ స్క్వాడ్, రీసెర్చి అనాలిసిస్ వింగ్ (ఆర్ఏడబ్ల్యూ), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (యన్ఐఏ), విఐపి భద్రతలను కాపాడే కమెండో దళాలు లాంటివి నిరంతరం పని చేస్తున్నాయి. ప్రపంచానికి పెను సవాళుగా నిలిచిన ఉగ్రవాద ఊడలను పెకిలించడానికి రక్షక బలగాలతో పాటు ప్రజా సహాయం మరియు చట్టాల కఠిన అమలు ఉండాలి. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో తొలగించడానికి ప్రపంచ మానవాళి ఏక తాటిపైకి రావలసిన అత్యవసర పరిస్థితులు వచ్చాయి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వర్చువల్ మోసగాళ్లను గుర్తించే 'ఫేక్‌బస్టర్'

హైదరాబాద్ , మే 20: రహస్యంగా లేదా మారురూపంలో వర్చువల్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే మోసగాళ్ళను గుర్తించడానికి 'ఫేక్‌బస్టర్' అనే ప్రత్యేకమైన డిటెక్టర్‌ను పంజాబ్లోని రోపర్ ఐఐటీ, ఆస్ట్రేలియాలోని మోనాష్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు అభివృద్ధి చేశారు. ఎవరినైనా అపఖ్యాతిపాలు చేయడానికి లేదా ఎగతాళి చేయడానికి సోషల్ మీడియాలో నకిలీ ముఖాలతో పోస్టులు పెట్టినా కూడా కనుగొనవచ్చు. ప్రస్తుతం మహమ్మారి కారణంగా, అధికారిక సమావేశాలు , పనులు చాలావరకు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. వీడియో కాన్ఫరెన్సింగ్ సమయంలో ఒకరిస్థానంలో వేరే వాళ్లు పాల్గొన్నా లేదా అక్రమంగా ఉపయోగించుకున్నా సమావేశ నిర్వాహకుడికి ఈ డిటెక్టర్ సాయంతో తెలిసిపోతుంది. ఉదాహరణకు మోసగాడు మీ సహోద్యోగులలో ఒకరి తరపున వెబినార్ లేదా వర్చువల్ సమావేశానికి హాజరైతే ఈ టూల్ ద్వారా అతణ్ని గుర్తించవచ్చు. "అధునాతన కృత్రిమ మేధస్సు పద్ధతుల వల్ల సోషల్ మీడియాలో ఎన్నో అక్రమాలు, మోసాలు జరుగుతున్నాయి. ఇటువంటివి అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. మరింత వాస్తవికంగా మారతాయి. ఇట్లాంటి మోసాలను గుర్తించకపోతే కష్టమే! మోసగాళ్ల వల్ల భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయి "అని ఫేక్‌బస్టర్ ను అభివృద్ధి చేసిన నలుగురు వ్యక్తుల బృందంలో ఒకరైన డాక్టర్ అభినవ్ ధాల్ అన్నారు. "తాము రూపొందించిన పరికరం 90 శాతానికి పైగా కచ్చితత్వాన్ని సాధించింది" అని చెప్పారు. మిగతా ముగ్గురు సభ్యులలో అసోసియేట్ ప్రొఫెసర్ రామనాథన్ సుబ్రమణియన్ , ఇద్దరు విద్యార్థులు వినీత్ మెహతా , పారుల్ గుప్తా ఉన్నారు.

డాక్టర్ అభినవ్ ధల్ బైట్

ఒక కాగితంపై ఈ టెక్నిక్?- ఫేక్‌బస్టర్: వీడియో కాన్ఫరెన్సింగ్ కోసం డీప్‌ఫేక్స్ డిటెక్షన్ టూల్ను – గత నెలలో అమెరికాలో "ఇంటెలిజెంట్ యూజర్ ఇంటర్‌ఫేస్"పేరుతో జరిగిన 26 వ అంతర్జాతీయ సదస్సులో ప్రదర్శించారు. నకిలీ వార్తలు, అశ్లీలత , ఇతర ఆన్‌లైన్ విషయాలను వ్యాప్తి చేయడానికి తారుమారు చేసిన మీడియా కంటెంట్‌ను పెద్ద పరిణామాల్లో విస్తృతంగా వాడినట్టు గుర్తించామని డాక్టర్ ధాల్ చెప్పారు. ఇలాంటి చర్యల వల్ల తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని అన్నారు. ముఖ కవళికలను మార్చగల స్పూఫింగ్ టూల్స్ ద్వారా వోసగాళ్లు ద్వారా వీడియో-కాలింగ్ సమావేశాల్లోకి చొరబడ్డారని ఆయన అన్నారు. ఈ నకిలీ ముఖ కవళికలను గుర్తించడం కష్టమేనని, ఆ వ్యక్తి నిజమైన వాడే అనుకుంటామని పేర్కొన్నారు. ఫలితంగా తీవ్రమైన సమస్యలు ఏర్పడుతాయన్నారు. 'డీప్‌ఫేక్స్' అని పిలిచే రియల్లాం మిమిక్డ్ వీడియోలను ఆన్‌లైన్ పరీక్షల్లో , ఉద్యోగ ఇంటర్వ్యూలలో కూడా ఉపయోగించవచ్చు.

ఈ సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ వీడియో కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్స్కు సురక్షితమైనది. జూమ్ , స్కైప్ యాప్స్ పరీక్షించారు. డీప్‌ఫేక్ డిటెక్షన్ సాధనం-'ఫేక్‌బస్టర్' ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ మోడ్‌లలో పనిచేస్తుంది. పరికరాన్ని ప్రస్తుతం ల్యాప్‌టాప్‌లు , డెస్క్‌టాప్‌లతో మాత్రమే ఉపయోగించవచ్చు. "మొబైల్ ఫోన్‌లు / ఇతర పరికరాల్లో కూడా ఈ టూల్ను వాడుకోవడానికి వీలుగా నెట్‌వర్క్‌ను చిన్నగా , తేలికగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అసోసియేట్ ప్రొఫెసర్ సుబ్రమణియన్ చెప్పారు. నకిలీ ఆడియోలను కూడా గుర్తించడానికి కూడా ఈ పరికరాన్ని ఉపయోగించుకునేలా బృందం కృషి చేస్తోందని ఆయన అన్నారు. డీప్‌ఫేక్ డిటెక్షన్ టెక్నాలజీని ఉపయోగించి లైవ్ వీడియో కాన్ఫరెన్సింగ్ సమయంలో మోసగాళ్లను గుర్తించే మొట్టమొదట తయారుచేసిన సాధనాల్లో 'ఫేక్‌బస్టర్' ఒకటి అని బృందం పేర్కొంది. పరికరానికి అన్ని పరీక్షలూ పూర్తయ్యాయి. త్వరలోనే మార్కెట్లోకి వస్తుంది

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అంగీకరించిన ఎన్ఇజివిఎసి కొత్త సిఫార్సులు

హైదరాబాద్ , మే 20: కొవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రక్రియపై జాతీయ సాంకేతిక సలహా బృందం కొవిడ్-19 టీకాలకు సంబంధించి తాజా సిఫార్సులను కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో పంచుకుంది. ఈ సిఫార్సులు కొవిడ్-19 మహమ్మారి మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ శాస్త్రీయ ఆధారాలు, అభివృద్ధి చెందుతున్న పరిస్థితులపై ఆధారపడి ఉన్నాయి.

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ సిఫారసులను అంగీకరించింది. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి మరియు వాటిని రాష్ట్రాలు మరియు యుటిలకు కూడా తెలియజేశారు:

కింది పరిస్థితుల్లో కొవిడ్-19 టీకాను వాయిదా వేయడం జరుగుతుంది:

ప్రయోగశాల పరీక్షల్లో సార్స్-2 కొవిడ్-19 నిర్ధరణ: కోవిడ్ -19 టీకాలు వారు కోలుకునే వరకూ 3 నెలల వాయిదా వేయబడతాయి.

ఎస్ఎఆర్ఎస్-2 మోనోక్లోనల్ యాంటీబాడీస్ లేదా స్వస్థత కలిగిన ప్లాస్మా ఇచ్చిన ఎస్ఎఆర్ఎస్-2 కొవిడ్-19 రోగులు: కొవిడ్-19 టీకాలు ఆసుపత్రి నుండి విడుదలయ్యే తేదీ నుండి 3 నెలల వరకూ వాయిదా వేయబడతాయి.

మొదటి డోసు తీసుకుని రెండవ డోసు తీసుకోవడానికి ముందు కొవిడ్-19 వైరస్ సోకిన వ్యక్తులు: కొవిడ్-19 అనారోగ్యం నుండి కోలుకున్న 3 నెలల అనంతరం మిగిలిన 2 వడోసు వ్యాక్సిన్ వేసుకోవాలి.

ఆసుపత్రిలో చేరడం లేదా ఐసియు సంరక్షణ అవసరమయ్యే ఇతర తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు కూడా కొవిడ్-19 వ్యాక్సిన్ తీసుకునే ముందు 4-8 వారాలు వేచి ఉండాలి.

కొవిడ్ -19 వ్యాక్సిన్ అందుకున్న 14 రోజుల తర్వాత లేదా కొవిడ్-19 వ్యాధి బారిన పడినవాళ్లు ఆర్టీ-పిసిఆర్ పరీక్షల్లో నెగిటివ్ వచ్చిన తర్వాత రక్తదానం చేయవచ్చు

పాలిచ్చే మహిళలందరికీ కొవిడ్-19 టీకాలు వేయడం మంచిది.

కొవిడ్-19 వ్యాక్సినేషన్‌కు ముందు టీకా తీసుకునేవారికి ఎలాంటి రాపిడ్ యాంటీజెన్ పరీక్షలు(ఆర్ఎటి) అవసరం లేదు.

గర్భిణీ స్త్రీలకు కొవిడ్-19 టీకాలు వేయడంపై నేషనల్ ఇమ్యునైజేషన్ నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ (ఎన్‌టిఎజిఐ) మరింత చర్చించి నిర్ణయం తీసుకోనుంది

ఈ సిఫారసులను గమనించి వాటి సమర్థవంతమైన అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖ రాసింది. ప్రజలకు మరింత అర్థమయ్యేలా స్థానిక భాషల్లో అన్ని మాధ్యమాల్లో సమాచారం అందించాలని సూచించారు. టీకా సిబ్బందికి అన్ని స్థాయిలలో శిక్షణనివ్వాలని రాష్ట్రాలకు సూచించారు.

పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

సంగారెడ్డి,మే 20: సబ్సిడీపై అందజేసే పచ్చి రొట్ట (జీలుగ, జనుము) ఎరువులను రైతులు వినియోగించుకోవాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. జోగిపేటలో పచ్చి రొట్ట ఎరువులను ఎమ్మెల్యే రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ..వీటి వాడకం వల్ల భూమిలో సారం పెరిరుగుతుందని, భూసారం పెరగడం వల్ల రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదన్నారు. అలాగే జీలుగ వాడటం వల్ల భూమిలో చౌడు పోతుందని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువులు వాడి అధిక దిగుబడులు పొందాలన్నారు.

వర్షాలు పడక ముందే కావాల్సిన ఇతర ఎరువులను రైతులకు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా రైతులు విడతలవారీగా వచ్చి ఎరువులను తీసుకోవాలన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలి. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరికి ఎరువులు అందించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ఎంపీపీ బాలయ్య, జడ్పీటీసీ రమేష్, సహాయ వ్యవసాయ సంచలకురాలు అరుణ, అత్మ చైర్మన్ యాదగిరి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సారిక, ఏఈఓలు శ్రీనివాస్, శ్రీకర్ అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

మోండా మార్కెట్‌లో రద్దీ..! జనానికి కరోనా భయమే లేదు..

హైదరాబాద్ , మే 20: సరుకులు తెచ్చుకోవాలన్నా..కూరగాయలు కొనుగోలు చేయాలన్నా..వేరే ఎక్కడికైనా వెళ్లాలన్నా ఉదయం 6 నుంచి 10 గంటల వరకే. ఉన్నది ఆ నాలుగు గంటల సమయం. ఆ తర్వాత పోలీసులు కేసులు రాస్తున్నారు. అయితే, ఆ తొందర్లో పడి ప్రజలు భౌతిక దూరం నిబంధనలను మరచిపోతున్నారు. కరోనా మహమ్మారి ముప్పు పొంచి ఉంటుందన్న కనీస విషయాన్ని పట్టించుకోవట్లేదు. 4 గంటల్లో పనులు పూర్తి చేసుకోవాలన్న ఉద్దేశంతో ప్రజలు ఎక్కువ మంది ఉంటున్నా నిత్యావసరాల కోసం వెళ్లక తప్పని పరిస్థితి.

సికింద్రాబాద్ లోని మోండా మార్కెట్ లో కనిపించిన పరిస్థితి ఇది. ఇదీ ఒక్క మోండా మార్కెట్ కే పరిమితం కాదు. హైదరాబాద్ మహానగరంతో పాటు పట్టణాలు, జిల్లా కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. అందుకే లాక్ డౌన్ సడలింపుల టైను 12 గంటల వరకు పెంచాలంటూ సీఎం కేసీఆర్ కు జనాలు లేఖల మీద లేఖలు రాస్తున్నారు మరి. కాగా, లాక

లాక్‌డౌన్ అమలు పరిస్థితులు, ఉల్లంఘనలను ప్రత్యక్ష్యంగా పరిశీలించిన కరీంనగర్ కమిషనరేట్ పోలీసు ఉన్నతాధికారులు

కరీంనగర్ మే 20 (నేటినిజం ప్రతినిధి): లాక్‌డౌన్ అమలవుతున్న పరిస్థితులు, సడలింపుల అనంతరం జరుగుతున్న ఉల్లంఘనలను ప్రత్యక్ష్యంగా గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నిస్థాయిలకు చెందిన ఉన్నతాధికారులు పరిశీలించారు.

కరీంనగర్‌లోని వెంకటేశ్వర ఆలయం, కూరగాయలమార్కెట్, గంజ్, శాస్త్రీనగర్, రాజీవ్‌ఛౌక్, ఖార్జానగడ్డ, మంచిర్యాల ఛౌరస్తా, కోర్టుఛౌరస్తా, తెలంగాణఛౌక్, కమాన్, రాంనగర్, రేకుర్తి, పద్మానగర్, బస్టాండ్ ప్రాంతాలను ఉదయం 09గంటల నుండి 10గంటల వరకు కాలికడన పర్యటించారు. లాక్‌డౌన్ నిర్ణీత సమయం గడువులోపు వివిధరకాల వ్యాపార,వాణిజ్యసంస్థలు, కూరగాయలమార్కెట్లు, షాపింగ్‌మాల్స్‌లను మూసివేసి ఉదయం 10గంటలలోపు ఇళ్ళలోకి చేరుకునేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని వ్యాపార,వాణిజ్య వర్గాలకు సూచించారు.

సడలింపుల సమయం ముగిసినా తెరచిఉంచిన కొంతమంది దుకాణాదారుల వద్దకు వెళ్ళి మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృతం అయితే కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. నిత్యావసర వస్తువుల కొనుగోలుపేరిట ఇతరప్రాంతాల నుండి వాహనాలపై వచ్చిన వారిలో కొందరిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి వదిలిపెట్టారు. లాక్‌డౌన్ అమలును పకడ్బందీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. కరోనా వైరస్‌వ్యాప్తి ఉధృతిని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్యాలను రక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లాక్‌డౌన్‌తోపాటు పలు ఉత్తర్వులను అమల్లోకి తెచ్చిందని, అన్నివర్గాలకు చెందిన ప్రజలు తమ ఆరోగ్యాల రక్షణకోసమే పోలీసులు పకడ్బందీ చర్యలను అమలుచేస్తున్నారనే విషయాన్ని గుర్తించాలని కోరారు.

కమిషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు స్వయంగా తనిఖీల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్

పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు లాక్‌డౌన్ సడలింపుల సమయం ముగిసిన తర్వాత పోలీసులు కమిషనరేట్‌వ్యాప్తంగా వాహనాల తనిఖీలను నిర్వహించారు. కరీంనగర్‌లోని బస్టాండ్ ప్రవేశద్వారం వద్ద నిర్వహించిన తనిఖీల్లో పోలీస్ కమిషనర్ స్వయంగా పాల్గొని వాహనాలను తనిఖీ చేశారు.

మెడికల్‌షాపులు, ఆసుపత్రులు, వ్యవసాయానికి సంబంధించిన వివిధరకాల దుకాణాలు, ఇతర అత్యవసర విభాగాలు తెరచిఉంచేందుకే అనుమతి ఉందని పేర్కొన్నారు. అత్యవసర సేవలందించే విభాగాల్లో ఉన్న ఉద్యోగులు లాక్‌డౌన్ సడలింపుల సమయం ముగిసిన తర్వాత తమ గుర్తింపుకార్డులను తనిఖీలు నిర్వహించే పోలీసులకు చూపాలని సూచించారు. కారణంలేకుండా రోడ్లపైకి వచ్చి సరైన ధృవపత్రాలు చూపనివారి వాహనాలను సీజ్‌చేశారు. వాటిని లాక్‌డౌన్ ముగిసిన తర్వాత న్యాయస్థానాల్లో డిపాజిట్ చేస్తామని స్పష్టం చేశారు.

వాలంటీర్లకు టీషర్టులు, విజిళ్ళ పంపిణి

వివిధ రకాల వస్తువుల కొనుగోలు సందర్భంగా ప్రజలు భౌతికదూరం పాటించడం, విధిగా మాస్క్‌లను ధరించేలా చూడటం, సడలింపుల సమయం ముగుస్తున్న సందర్భాలలో వ్యాపారులను అప్రమత్తం చేయడం, వస్తువుల కొనుగోలుకోసం వచ్చిన ప్రజలు నిర్ణీత సమయంలోపు ఇళ్ళలోకి చేరేవిధంగా అవగాహన కల్పిస్తూ, కరోణ నియంత్రణ చర్యల్లో పోలీసులకు సహాయకారులుగా ఉంటున్న వాలంటీర్లకు గురువారం నాడు కరీంనగర్ టౌన్ డివిజన్ అడిషనల్ డిసిపి అశోక్ టీషర్టులు, విజిళ్ళను అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ నటేష్, ఎస్ఐ శ్రీనివాస్‌లతోపాటుగా వివిధస్థాయిలకు చెందిన పోలీసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లాలో లాక్ డౌన్ ప్రశాంతం

సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో లాక్ డౌన్ కొనసాగుతున్న తిరును పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే – అతిక్రమించిన వారిపై 300 మందిపై కేసులు నమోదు

రాజన్న సిరిసిల్ల మే, 20(నేటినిజం ప్రతినిధి): కరోనా నియంత్రణకై రాష్ట్ర ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ గురువారం పది రోజులకు చేరుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్,గాంధీ చౌక్ మార్కెట్ ఏరియా, రైతుబజార్ వద్ద లాక్డౌన్ పరిస్థితిపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు . అనంతరం వాహనాలను వాహనాల తనిఖీనిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా బయటకి వచ్చిన పలు వాహనాలు సీజ్ జరిగింది .

అనంతరం వేములవాడ పట్టణంలో తిప్పపూర్ బస్టాండ్,జగిత్యాల బస్టాండ్,రాజరాజేశ్వరదేవా లయం,బడిపోచమ్మ విధి,కోరుట్ల బస్టాండ్ ప్రాంతాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూతరచుగా లాక్ డౌన్ నిబంధనలనుఉ ల్లంఘిస్తున్న వారిని గుర్తించి నిన్న ఒక్కరోజే 300 కేసులు పెట్టడం జరిగింది అని ఇప్పటివరకు జిల్లాలో 150 వాహనాలు సీజ్ చేయడం మరియు 2115 కేసులు డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆక్ట్ కింద నమోదు చేయడం జరిగింది అన్నారు.ఉదయం 10 గంటల తరువాత లాక్ డౌన్ నిబంధనలు మరింత కఠినంగా అమలు చేయడానికి పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.వీధుల్లో కఠినంగా చేయడం జరుగుతుంది అని అన్నారు.నిత్యావసర సరుకుల కొనుగోలుకు వెసులుబాటు ఇచ్చిన సమయంలో ఎవరికివారు జాగ్రత్తలు తీసుకోవాలని మాస్క్ ధరించాలి, భౌతిక దూరం పాటించాలి ఉదయం పది గంటల లోపుగా దుకాణాదారులు తమ కార్యకలాపాలను పూర్తి చేసుకోవాలని, ఆపైన ఒక్క నిమిషం ఆలస్యమైనా నిబంధనల ఉల్లంఘనగా భావించి కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు. భౌతిక దూరం పాటించడంలో దుకాణాదారులతో పాటుగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కోవిడ్ నిబంధనలు ఉల్లగించిన వారిపై మరింత కఠినంగావ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తూ వాహనాలు సీజ్ చేస్తాం అన్నారు.పోలీస్ చలాన్ విధించడం, వాహనాలు సీజ్ చేయడం కోసమే పని చేయడం లేదు పోలీసులు కట్టడి చేస్తున్నది కఠినంగా వ్యవహరిస్తుందని కేవలం ప్రమాదకరంగా ఉన్న కరోనా మహమ్మారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడడం కోసమే అని ప్రజలు అర్థం చేసుకొని పోలీసులకు సహకరించగలరు అన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీచంద్రశేఖర్ ,సిరిసిల్ల వేములవాడ సి.ఐ లు అనిల్ కుమార్ ,వెంకటేష్ ,ఎస్.ఐ సుధాకర్ , ట్రెని ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు .

దివ్యాంగజనుల పునరావాసం కోసం ఆరునెలల సి.బి.ఐ.డి. కోర్సు!

హైదరాబాద్ , మే 20: దివ్యాంగుల పునరావాసానికి సంబంధించిన ఆరునెలల కార్యక్రమాన్ని (కొత్త అధ్యయన కోర్సును) సామాజిక న్యాయం, సాధికారత శాఖల కేంద్ర మంత్రి డాక్టర్ తవర్ చంద్ గెహ్లోట్ ఈ రోజు వర్చువల్ పద్ధతిలో లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక న్యాయం, సాధికారత శాఖల కేంద్ర సహాయమంత్రి కిషన్ పాల్ గుర్జార్ సమక్షంలో ఈ కోర్సు ప్రారంభమైంది. భారతదేశంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ బారీ ఒ ఫారెల్, ఆస్ట్రేలియాలో భారత హైకమిషనర్ మన్ ప్రీత్ వోహ్రా, కేంద్ర వికలాంగుల సాధికారతా శాఖ కార్యదర్శి అంజలీ భావ్రా, మెల్.బోర్న్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ డంకన్ మాస్కెల్, కేంద్ర వికలాంగుల సాధికారతా శాఖ సంయుక్త కార్యదర్శి ప్రబోధ్ సేథ్, మెల్.బోర్న్ విశ్వవిద్యాలయ ప్రతినిధి డాక్టర్ నాథన్ గిల్స్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సమూహం ప్రాతిపదికన రూపొందించిన సమ్మిళిత అభివృద్ధి ప్రాజెక్టు (సి.బి.ఐ.డి.)ను ఇలా కోర్సుగా చేపట్టడం దేశంలో ఇదే తొలిసారిగా పరిగణించవచ్చు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి తవర్ చంద్ గెహ్లోట్ మాట్లాడుతూ, వికలాంగ వ్యక్తులకు నరేంద్రోదీ ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రాధాన్యం ఇస్తూ వస్తోందని, ఇకపై కూడా వారికి ప్రాధాన్యత ఇలాగే కొనసాగుతుందని అన్నారు. వికలాంగ వ్యక్తుల హక్కులకు సంబంధించి 2016లో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని ఆమోదించిందని, వికలాంగ వ్యక్తులు సమాజంలో సమ్మిళిత భాగంగా ఈ చట్టం పరిగణిస్తోందని మంత్రి అన్నారు. వికలాంగ వ్యక్తులు మానవ వనరుల్లో చాలా ముఖ్యమైన భాగమని, తగిన సదుపాయాలు, అవకాశాలు కల్పించిన పక్షంలో వారు ఏ రంగంలోనే ప్రతిభ చూపగలుగుతారని చెప్పారు. విద్య, క్రీడలు, ప్రదర్శన కళలు, లలిత కళలు వంటి ఏ రంగంలో అయినా వారు ప్రతిభాపాటవాలు ప్రదర్శించ గలరన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకునే, మెల్ బోర్న్ విశ్వవిద్యాలయం సహకారంతో ఈ కొత్త కోర్సును రూపొందించినట్టు మంత్రి చెప్పారు. దివ్యాంగ జనులు అభ్యున్నతి, పునరావాసం లక్ష్యంగా శిక్షణ పొందిన మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ఈ కోర్సు దోహదపడుతుందన్నారు. దివ్యాంగ జనులు సాధికారత పొందడానికి, సమాజంలో అంతర్భాగంగా వారు సమ్మిళతం కావడానికి ఇది ఉపకరిస్తుందని అన్నారు.

అయితే, కోవిడ్ వైరస్ మహమ్మారి వ్యాప్తి కారణంగా, శిక్షణ పొందే దివ్యాంగ జనులకు తొలి దఫాలో కౌన్సెలర్ లేదా గైడ్ లను ఏర్పాటు చేయడం అవసరమని, ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించడం అవసరమని గెహ్లోట్ అభిప్రాయపడ్డారు.

కేంద్ర సహాయమంత్రి క్రిషన్ పాల్ గుర్జార్ మాట్లాడుతూ, 'అందరికీ అభివృద్ధి, అందరితో కలసి అభివృద్ధి' అన్న పరమార్థాన్ని తెలిపే, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. మన విధానాల, కార్యక్రమాల సమ్మిళిత స్వభావాన్ని ఈ నినాదం తెలియజేస్తున్నదని అన్నారు. అందువల్లనే, మన విధానాల్లో దివ్యాంగ జనులకు ప్రాధాన్యం కొనసాగుతూ వస్తోందని, సమాజంలో వారికి పూర్తి స్థాయి భాగస్వామ్యం దక్కుతోందని అన్నారు. రిస్కు కేసులను గుర్తించడానికి, దివ్యాంగ జనులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను తల్లిదండ్రులకు, సంరక్షకులకు తెలియజెప్పేందుకు, సమీపంలోని శిక్షణా కేంద్రాల్లో వారిని చేర్చవలసిన అవసరాన్ని తెలియజెప్పేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అలాగే, ఈ కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన శిక్షణతో కూడిన మానవ వనరులను ఏర్పాటు చేసేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయంలో ఇతర దేశాల అనుభవంలోకి వచ్చిన ఉత్తమ విధానాలను గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగానే ఉందన్నారు. ఆస్ట్రేలియా ప్రభుత్వ సహకారం లక్ష్యంగా ప్రభుత్వం ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం ఒక ముందడుగు అని గుర్జార్ అన్నారు.

వికలాంగ వ్యక్యుల కేంద్ర శాఖ కార్యదర్శి అంజలీ భావ్రా మాట్లాడుతూ, ఎంతో వినూత్నమైన ఈ కార్యక్రమాన్ని, కోర్సును రూపొందించేందుకు ఆస్ట్రేలియాకు భారతదేశానికి చెందిన నిపుణులు కలసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం వికలాంగ వ్యక్తులకు, వారి తల్లిదండ్రులకు మధ్య వారధిగా పనిచేసేందుకు కావలసిన శిక్షితులైన మానవ వనరుల కొరత ఉందని, ఇలాంటి సుక్షితులైన మానవ వనరుల తయారు చేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించగలదని అంజలీ భావ్రా అన్నారు. ఈ కార్యక్రమ రూపకల్పనకోసం భారతీయ పునరావాస మండలి, మెల్ బోర్న్ విశ్వవిద్యాలయం గత రెండేళ్లుగా కృషి చేస్తూ వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమ విస్తృతి ప్రక్రియలో అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రమేయం కల్పించనున్నట్టు చెప్పారు.

కొత్త కోర్సు పాఠ్యాంశాలకు సంబంధించిన ఆరు చిన్న పుస్తకాలను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. సమాజం ప్రాతిపదికగా అట్టడుగు స్థాయిలో పునరావాస కార్యకర్తల సమూహాన్ని తయారు చేయడమే లక్ష్యంగా ఈ కోర్సుకు రూపకల్పన చేశారు. ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలతో పాటుగా ఈ కార్యకర్తలు కూడా కలసి పనిచేస్తారు. వైకల్యం సమస్యలను పరిశీలించి, వైకల్యం కలిగిన వ్యక్తులను సమాజంలో అంతర్భాగంగా సమ్మిళితం చేసేందుకు కృషిచేస్తారు. ఈ కార్యకర్తలకు సామర్థ్య ఆధారిత విజ్ఞానం, నైపుణ్యాలను అందించే లక్ష్యంతో కోర్సును తయారు చేశారు. ఈ కార్యకర్తలు తమ విధులను సమర్థంగా నిర్వర్తించేలా తీర్చిదిద్దడమే కోర్సు లక్ష్యం. వీరిని 'దివ్యాంగ మిత్ర'గా అంటే వికంలాగ వ్యక్తులకు స్నేహితులుగా పరిగణిస్తారు.

ఈ కోర్సును తొలుత ప్రయోగాత్మక ప్రాతిపదికన ప్రారంభించాలని భారతీయ పునరావాస మండలి సంకల్పించింది. రెండు బ్యాచులుగా, విగలాంగ వ్యక్తుల సాధికారతా శాఖకు చెందిన 7 జాతీయ స్థాయి సంస్థల్లో ఈ కోర్సు ప్రారంభించనున్నారు. సామాజిక ప్రాతిపదికన పునరావాస కార్యక్రమాల్లో పనిచేసిన అనుభవం కలిగిన 7నుంచి 9 స్వచ్ఛంద సంస్థలకు ఇందులో ప్రమేయం కల్పించనున్నారు. తొట్టతొలుతగా ఈ కోర్సు ఇంగ్లీష్, హిందీ భాషల్లోను, 7 ప్రాంతీయ భాషల్లోను అందుబాటులో ఉంటుంది. గుజరాతీ, మరాఠీ, ఒడియా, బెంగాళీ, తెలుగు, తమిళం, గారో వంటి ప్రాంతీయ భాషల్లో ఈ కోర్సు ముందస్తుగా అందుబాటులో ఉంటుంది. తొలి బ్యాచిలో దాదాపు 600మంది విద్యార్థులకోసం ఈ ఏడాది ఆగస్టులో తరగతులు ప్రారంభం కావచ్చని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం కోవిడ్ వ్యాప్తితో కాస్త ప్రతికూల పరిస్థితులు నెలకొన్నందున ఈ శిక్షణా తరగతులు ఆన్ లైన్, ఆఫ్ లైన్ పద్ధతిలో చేపట్టనున్నారు.

ఈ సి.బి.ఐ.డి కోర్సును భారతీయ పునరావాస మండలి, మెల్ బోర్న్ విశ్వవిద్యాలయం కలసి ఉమ్మడిగా రూపొందించాయి. ఇందుకు సంబంధించి ఆస్ట్రేలియా ప్రభుత్వం, భారత ప్రభుత్వం కలసి 2018 నవంబరు 22నాడే ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. అంగవైకల్య సమస్య పరిష్కారంలో పరస్పర సహకారం కింద ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కోర్సుకు సంబంధించిన పాఠ్యాంశాలను, విషయ ప్రణాళికను నిపుణుల కమిటీ రూపొందించింది. భారతదేశం, ఆస్ట్రేలియాలకు చెందిన నిపుణులకు ఈ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించారు. భారతీయ పునరావాస మండలి ఆధ్వర్యంలో పనిచేసే పునరావాస పరీక్షల జాతీయ బోర్డు ఈ కోర్సు కోసం పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన అభ్యర్థులకు యోగ్యతా పత్రాలను ప్రదానం చేస్తుంది.

వాలంటీర్ల సేవలతో నియంత్రణలోకి వచ్చిన లాక్‌డౌన్ ఉల్లంఘనలు

అన్నివర్గాల ప్రజలు సామాజిక భాద్యతగా స్వీకరించాలి కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

అన్నివర్గాలకు చెందిన ప్రజలు పైనపేర్కొన నియమనిబంధనలు, సూచనలు పాటించడంతోపాటు వైరస్‌వ్యాప్తి ఉధృతిపై అన్నివర్గాలకు అవగాహన పెంపొందించే

కరీంనగర్ మే 20 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ కమిషనరేట్‌వ్యాప్తంగా వాలంటీర్లు అందిస్తున్న సేవలతో లాక్‌డౌన్ ఉల్లంఘనలు నియంత్రణలోకి వచ్చాయి. కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వాలంటీర్లు ఉదయం 06గంటల నుండి 10గంటల వరకు పోలీసులకు సహాయకారులుగా ఉంటూ సేవలందిస్తున్న విషయం విదితమే. పోలీసుల ఆహ్వానం మేరకు మంగళవారంనాడు కమిషనరేట్ వ్యాప్తంగా వందమంది వాలంటీర్లు వచ్చి సేవలందించగా, మూడవరోజు చేరుకునే సరికి ఆసంఖ్య 500దాటింది. కోవిడ్ నియంత్రణ విధుల్లో తాముసైతం భాగస్వాములవుతామంటూ అనేకమంది ఔత్సాహికులు సంబంధిత పోలీస్‌స్టేషన్లలో తమపేర్లను నమోదు చేయించుకుంటున్నారు. కరోనా వైరస్‌వ్యాప్తి ఉధృతి నేపథ్యంలో ప్రజలకు నియంత్రణ చర్యలు తీసుకోవడంపై వాలంటీర్లు పెంపొందిస్తున్న అవగాహన, సేవలను స్ఫూర్తిగా తీసుకుంటూ ముందుకువస్తున్న వారిసంఖ్య మరోవారంరోజుల్లో రెట్టింపయ్యే అవకాశాలున్నాయని పోలీసువర్గాలు పేర్కొంటున్నాయి.

భౌతికదూరం, మాస్క్‌లు ధరించడం, స్వీయనియంత్రణ చర్యలపై అవగాహన

కమిషనరేట్‌వ్యాప్తంగా వాలంటీర్లు వివిధ వ్యాపార,వాణిజ్య సంస్థలు, కూరగాయల మార్కెట్లు, షాపింగ్‌మాల్స్‌ల వద్ద ప్రజలు భౌతికదూరం పాటించడం, మాస్క్‌లను పరిపూర్ణంగా ధరించడం, వైద్యుల సలహాలు, సూచనలు, స్వీయనియంత్రణ చర్యలు, లాక్‌డౌన్ సడలింపుల సమయాలను సద్వినియోగం చేసుకునే అంశాలపై అన్నివర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కరోనా వైరస్‌వ్యాప్తి ఉధృతిని దృష్టిలో ఉంచుకుని నియంత్రణ చర్యల్లో వాలంటీర్లు కుల,మత,వర్గ విభేదాలను విడనాడి ముందుకురావడం ఆహ్వానించదగిన పరిణామం. పైన పేర్కొన్న ప్రాంతాలకు నిత్యావసరవస్తువులను కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలకు ఒక్కొక్కరికి చెప్పడం అంతసులువైన విషయం కాకపోవడంతో మైక్‌ల ద్వారా నియంత్రణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. భౌతికదూరంపాటిస్తూ, మాస్క్‌లను ధరించినవారికి మాత్రమే సరుకులను విక్రయించాలని వ్యాపారవర్గాలకు సూచిస్తున్నారు.

లాక్‌డౌన్ సడలింపుల సమయాలు ఉదయం 06నుండి10వరకు అమల్లోఉంటున్నా, నిర్ణీత సమయంలోపే వస్తువులను కొనుగోలు చేసుకుని సడలింపుల సమయం ముగిసే ఉదయం 10లోపు వారివారి ఇళ్ళలోకి చేరేవిధంగా అవగాహన కల్పిస్తున్నారు.

నియంత్రణలోకి వచ్చిన ఉల్లంఘనలు ఇవి

వాలంటీర్ల సేవలతో భౌతికదూరం పాటించకపోవడం, మాస్క్‌లను ధరించకపోవడం, ఎక్కువమంది జమకూడి ఉండటం, లాక్‌డౌన్ అమల్లో భాగంగా అనవసరంగా వాహనాలతో రోడ్లపైకి రావడం, ఇతర రకాల నియమనిబంధనలు పాటించకపోవడంలాంటి ఉల్లంఘనలు నియంత్రణలోకి వచ్చాయి. కోవిడ్ సేవల్లో వాలంటీర్ల సేవలు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. అన్నివయస్సులకు చెందినవారు సేవలందించేందుకు ముందుకువస్తున్నా వారి వయోపరిమితిని పరిగణలోకి తీసుకుని పోలీసులు అవకాశం కల్పిస్తున్నారు. అన్నివర్గాల ప్రజల్లో కరోనా వైరస్‌వ్యాప్తి ఉధృతి, దాని ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొంది ముందస్తు చర్యలు తీసుకుంటుండటం ఆహ్వానించదగిన పరిణామం. పైన పేర్కొన్న అంశాల్లో అవగాహన ఎక్కువ శాతం మంది ప్రజల్లో రావాల్సిన అవసరం ఉంది.

అన్నివర్గాల ప్రజలు సామాజిక భాద్యతగా స్వీకరించాలి కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

అన్నివర్గాలకు చెందిన ప్రజలు పైనపేర్కొన నియమనిబంధనలు, సూచనలు పాటించడంతోపాటు వైరస్‌వ్యాప్తి ఉధృతిపై అన్నివర్గాలకు అవగాహన పెంపొందించే చర్యలు కొనసాగిస్తూ, నియంత్రణ చర్యలపై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకరావడం ఒక సామాజిక భాద్యతగా స్వీకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు.

అర్చకుల వేతనాల కోసం రూ.120 కోట్లు.. స్వరూపానందేంద్ర హర్షం

అమరావతి, మే 20: ఏపీలో అర్చకుల వేతనాల కోసం బడ్జెట్ కేటాయింపులపై విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్పందించారు. అర్చకుల వేతనాల కోసం రూ. 120 కోట్లు కేటాయించడం హర్షణీయం అని స్వరూపానందేంద్ర అన్నారు. దశాబ్దాలుగా అర్చకుల వేతనాల గురించి పాలకులు పట్టించుకోలేదని చెప్పారు. జీతాలను పెంచి అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్ అభినందనీయుడని పేర్కొన్నారు. రిషికేశ్ లో ఉన్న తాము ఈ వార్త విని ఆనందించినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి రాజశ్యామల అమ్మవారి ఆశీస్సులు పరిపూర్ణంగా ఉంటాయని స్వరూపానందేంద్ర పేర్కొన్నారు.

తెలంగాణలో రాగల 3 రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ , మే 20: తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాగల 24 గంటలలో నైరుతి రుతపవనాలు దక్షిణ అండమాన్ సముద్రము, దానిని ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర అండమాన్ సముద్రం మరియు దానిని అనుకొని ఉన్న తూర్పు మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఎల్లుండి (22వ తేదీన) అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని? ఈ అల్పపీడనం మరింత బలపడి 24వ తేదీకి తుఫానుగా ఏర్పడే అవాశముందని పేర్కొంది. ఇది వాయువ్య దిశగా ప్రయాణించి ఒడిస్సా-పశ్చిమ బెంగాల్ తీరానికి 26వ తేదీ ఉదయం చేరుకొనే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల 3 రోజులు (20,21,22వ తేదీలు) తెలంగాణా రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్ని జిల్లాలలో ఒకటి రెండు ప్రదేశములలో వచ్చే అవకాశాలు ఉన్నాయి.

కొవిడ్ బాధితులకు అండగా ఉంటాం : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, మే 20: కొవిడ్ బాధితులకు అండగా ఉంటామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని తొర్రూర్, పెద్దవంగర మండలాల్లో మాస్కులు, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆత్మస్థైర్యం కోల్పోవద్దు.. కరోనా బాధితులకు అండగా ఉంటామని మంత్రి బరోసానిచ్చారు. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి, కొవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. అలాగే తొర్రూర్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, రాయపర్తి దవాఖానలకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల అందజేశారు.

ఏపీ బడ్జెట్ రూ. 2,29,779 కోట్లు

అమరావతి, మే 20: ఆంధ్రప్రదేశ్‌లో 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అసెంబ్లీలో ఇవాళ ప్రవేశపెట్టారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ అంచనా రూ. 2,29,779.27 కోట్లుగా తెలిపారు. ఏపీ బడ్జెట్‌లో సంక్షేమ పథకాలతో పాటు మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశారు. బీసీ ఉప ప్రణాళికకు రూ. 28,237 కోట్లు, కాపు సంక్షేమానికి రూ. 3,306 కోట్లు, ఈబీసీ సంక్షేమానికి రూ. 5,478 కోట్లు, బ్రాహ్మణ సంక్షేమానికి రూ. 359 కోట్లు, ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రూ. 17,403 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ. 6,131 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

2021-22 రాష్ట్ర బడ్జెట్ అంచనా రూ. 2,29,779.27 కోట్లు
మహిళల అభివృద్ధికి రూ. 47,283.21 కోట్లు
డ్వాక్రా సంఘాల సున్నా వడ్డీ చెల్లింపులకు రూ. 865 కోట్లు
నీటిపారుదల శాఖకు రూ. 13,237.78 కోట్లు
వ్యవసాయ పథకాలకు రూ. 11,210 కోట్లు
రైతులకు సున్నా వడ్డీ చెల్లింపులకు రూ. 500 కోట్లు
రైతులకు ఎక్స్‌గ్రేషియా కోసం రూ. 20 కోట్లు
విద్యా పథకాలకు రూ. 24,624 కోట్లు
ఉన్నత విద్య కోసం రూ. 1973 కోట్లు
వైద్యం, ఆరోగ్యానికి రూ. 13,830 కోట్లు
వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు రూ. 17 వేల కోట్లు
ఆరోగ్య రంగానికి రూ. 13,840.44 కోట్లు
ఆరోగ్యశ్రీ, మందుల కొనుగోలుకు రూ. 2,248.94 కోట్లు
ఆస్పత్రుల్లో నాడు-నేడు కార్యక్రమానికి రూ. 1535 కోట్లు
కోవిడ్‌పై పోరాటానికి రూ. 1000 కోట్లు
ఏపీవీవీపీ ఆస్పత్రుల్లో శానిటేషన్‌కు రూ. 100 కోట్లు
రోడ్లు భవనాల శాఖకు రూ. 7,594.6 కోట్లు
పారిశ్రామిక మౌలిక సదుపాయాలకు రూ. 3,673.34 కోట్లు

జిల్లాలో టెలీ మెడిసిన్ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ ప్రారంభం..!

హెల్ప్ లైన్ నెంబర్ 7207218203 జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, మే 20 (నేటినిజం ప్రతినిధి) కోవిడ్ నియంత్రణలో భాగంగా జిల్లాలో ఈనెల 21 నుండి టెలిమెడిసిన్ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం నాడోక ప్

ప్రజలు సామాజిక దూరం పాటించరా...?

-స్వీయ నియంత్రణ పాటించడంలో ప్రజలు విఫలం.
-కరోనా విలయతాండవం.

రాజన్న సిరిసిల్ల మే, 20(నేటినిజం ప్రతినిధి): కరోనా రెండవ దశ విజృంభణ చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో మస్కులు ధరించాలని అలాగే సామాజిక దూరం పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పించినప్పటికి ఫలితం శూన్యం. కరోనా నిబంధనల పట్ల అవగాహన ఉన్నవారు లేనివారు సామాజిక బాధ్యత లేకుండా దుకాణాల వద్ద, కూరగాయల మార్కెట్లలో ముందుజాగ్రత్తలు తీసుకోకుండా ఒకరిమీద ఒకరు పడుతున్నారు. ఆ గుంపులో ఎవరికి వైరస్ ఉందో లేదు తెలియదుగనక ప్రజలు ముందుగ(జ్రత్తగా బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వేసుకోవడం,సామాజిక దూరం పాటించడం తమ బాధ్యతగా వ్యవహరించాలి అప్పుడే వైరస్ వ్యాప్తి తగ్గుతుంది.

సామాజికదూరం పాటిస్తేనే సరుకులివ్వండి

వేములవాడ పట్టణంలోని మార్కెట్లో దుకాణాల వద్ద కొనుగోలు దారులు స్వీయ నియంత్రణ లేకుండా గుమ్మికుడుతున్నరు దుకాణం యజమానులు మాత్రం వారికేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు దుకాణదారల నిర్వాహకులు ఇకనైనా సామాజిక దూరం

పాటించినవారికే సరుకులివ్వాలి,ప్రభుత్వం క్రీడా మైదానంలో క్రీడలు ఆడటం నిషేధించింది.కొందరు యువకులు దీన్ని పట్టించుకోకుండా మాస్కులు ధరించి కాకుండా సోషల్ డిస్కషన్స్ పాటించకుండా క్రీడల ఆడుతున్నారని .దీనితో కరోనా మరింత వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నందున దీనిపై పోలీసులు దృష్టి పెట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు .ఆల అయితేనే కరోనా వ్యాప్తికి అడ్డుకట్ట పడుతుందని పలువురు విద్యనిపునుకు, విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

దూరం పాటిస్తేనే సేఫ్

ఎందరో సామాన్యులు కరోనా బారిన పడి పిట్టల్లా రాలిపోతున్నా కొందరు మాత్రం ఎంపట్టనట్టు వ్యవహరిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వేసుకోకుండా సామాజిక దూరం పాటించకుండా ఎందరో వైరస్ బారిన పడుతున్నారు శరీరంలో ఇమ్యూన్ స్థాయి ఉన్నవారు వైరస్ నుండి సురక్షితంగా కోలుకుంటున్నారు. కరోనా భరిన పడి శరీరంలో ఇమ్యూటి స్థాయి లేని వారు బెడ్స్,ఆక్సిజన్ దొరక్క ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కొట్టుమిట్టాడుతున్నారు. వైరస్ భారిన పడకుండా ఉండాలంటే మాస్క్, సోషల్ డిస్టెన్స్ తప్పనిసరని ప్రభుత్వాలు, వైద్యనిపుణులు చెబుతూనే ఉన్నారు కావున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి కరోనా కట్టడికి కృషి చేయాలి.

ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు ఆది శ్రీనివాస్ పరామర్శ

రాజన్న సిరిసిల్ల మే, 20(నేటినిజం ప్రతినిధి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని ముదిరాజ్ వీధిలో గత వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు,తిప్పాపురం శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు యామ రాజమల్లు,పట్టణంలోని కొండ లచ్చవ్వ, రొడ్డ వెంకట స్వామి,పూదరి శంకరయ్య కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు.ఆప్తులను కోల్పోయిన వారు గుండె నిబ్బరంతో ఉండాలన్నారు.అకాల మరణం పొందిన వారు భౌతికంగా మనమధ్య లేకపోయినా వారి జ్ఞాపకాల్లో ఎల్లప్పుడూ మనతోనే ఉంటారని తెలిపారు.కుటుంబసభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని,ఆపద సమయంలో ఎలాంటి సహాయసహకారాలు అవసరమున్న ఎల్లవేళలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,వస్తాద్ కృష్ణ ,కనికరపు రాకేష్,కొలకని రాజు,తదితరులు ఉన్నారు.

దగ్గర దగ్గరగా ఉంటే దవాఖానాకు పోతావు

"దూరం దూరంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటావ్"

వినూత్న ప్రచారానికి ఫిదా అవుతున్న ప్రజలు
దేశభక్తి చాటుతున్న కానిస్టేబుల్

రాజన్న సిరిసిల్ల మే, 20(నేటినిజం ప్రతినిధి): అమ్మా ,అయ్యా,అక్క చెల్లి ,అన్న తమ్ముడు,అంటూ దగ్గర దగ్గరగా ఉంటే దవాఖానాకు పోతావ్, దయచేసి దూరం దూరంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటావు అని గురువారం పోలీస్ కానిస్టేబుల్ ప్రజలు కరోన వ్యాధి బారిన పడకుండా ఓ విన్నూత్న తరహాలో ప్రచారం నిర్వహించాడు

వివరాల్లోకి వెళితే....రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన శ్రీనివాస్ (మెట్టల) అనే వ్యక్తి ప్రజలు కరోన వైరస్ బారిన పడకుండా,దేశం పట్ల తనకున్న అభిమానాన్ని ఓ విన్నూత్న రీతిలో ప్రచారం చేసాడు. శ్రీనివాస్ తన డబ్బులతో ఒక సౌండ్ బాక్స్ ని కొనుగోలు చేసి దానిని ఒక మిలటరీ బ్యాగ్ వలె తయారు చేసుకొని భుజాన వేసుకొని సిరిసిల్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో పాదయాత్రగా తిరుగుతూ మైక్ ద్వారా ప్రచారం చేస్తూ కరోన వ్యాధి గురించి అప్రమత్తంగా వుండాలని సూచించాడు.అదే విధంగా పట్టణంలో జన సందోహం ఎక్కువగా ఉండే కూరగాయల మార్కెట్లో, బ్యాంకుల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తానే స్వయంగాశానిటైజర్స్ ప్రజల చేతులపై స్ప్రే చేసి చేతులు జోడించి భౌతిక దూరాన్ని పాటించాలని విజ్ఞప్తి చేశాడు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో పాదయాత్రగా తిరుగుతూ వాహన దారులను,పాదాచారులను ఆపి అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని దండం పెడుతూ బ్రతిమిలాడాడు.తన ఈ ప్రచారం పట్ల కొంత మంది ప్రజలైన మారి బయటకు రాకుండా ఉండి,పరిశుభ్రత పాటించి,అధికారులు సూచించింది విని కరోన వ్యాధి బారిన పడకుండా ఉంటారని అందుకే తన డ్యూటీ అయిన తరువాత ఇలా ప్రత్యేకంగా ఇది ఒక డ్యూటీ లాగా చేస్తూ అవగాహన కల్పిస్తున్నానని దీని ద్వారా కొంత మంది అయిన మారుతారని ఆశా భావాన్ని వ్యక్తం చేశాడు.

అధిక ధరలకు నిత్యావసర వస్తువులు..15 కేసులు నమోదు

నిజామాబాద్, మే 20: రాష్ట్రంలో లాక్ డౌన్ నేపథ్యంలో ప్రజలకు నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై 15 కేసులు నమోదు చేశామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అత్యవసర వస్తువులు బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయించకుండా తనిఖీలు చేపట్టామన్నారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు సివిల్ సప్లై మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, డెయిరీ డెవలప్‌మెంట్ శాఖల అధికారులు పలు వ్యాపార సంస్థల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై 15 కేసులు నమోదు చేసి రూ. 32,000 జరిమానా విధించామని వివరాలను వెల్లడించారు. నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయించడం, అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రశేఖర్ హెచ్చరించారు.

పలు అభివృద్ధి పనులని పరిశీలించిన ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్,మే 20: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఫులాంగ్ చౌరస్తా వద్ద జరుగుతున్న పలు అభివృద్ధి పనులని పరిశీలించారు. ఫులాంగ్ చౌరస్తా వద్ద నాటిన పామ్స్ ట్రీలని పరిశీలించారు. ప్రస్తుతం వేసవి కాలం అయినందున చెట్లకి సరిపడా నీళ్లు పట్టాలని అధికారులకు సూచించారు. ఫులాంగ్ బ్రిడ్జి పైనా నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి కాంట్రాక్టర్ కి పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటించాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు పాల్గొన్నారు.

ఢిల్లీలో 70 ఏళ్ల తర్వాత కనిష్ఠానికి ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ, మే 20: దేశ రాజధానిలో 70 సంవత్సరాల తర్వాత మే నెలలో బుధవారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తౌటే తుఫాను ప్రభావం, పాశ్చాత్య అవాంతరాల కారణంగా ఢిల్లీలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 16 డిగ్రీలకు చేరాయి. 1951 తర్వాత మే నెలలో కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవడం ఇదే తొలిసారి అని భారత వాతావరణశాఖ (ఐఎండీ) తెలిపింది. ఇంతకు ముందు 1982 మే13న కనిష్ఠ ఉష్ణోగ్రత 24.8 డిగ్రీలకు పడిపోగా.. 1951లో నమోదైన 23.8 డిగ్రీ సెల్సియస్? ఉష్ణోగ్రతే ఇంతవరకు అత్యల్పమని సఫ్దర్‌జంగ్ అంచనా కేంద్రం అధిపతి కుల్దీప్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.

35 సంవత్సరాల్లో మేలో అత్యధిక వర్షాలు

ఢిల్లీలో బుధవారం రాత్రి 8.30 గంటల వరకు 60 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది. ఇది 35 సంవత్సరాల్లో మే నెలలో 24 గంటల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని ఐఎండీ తెలిపింది. 1976, మే 24న 24 గంటల్లో 60 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తర రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బుధవారం కురిసిన వర్షపాతం తౌటే తుఫాను, పాశ్చాత్య అవాంతరాల కారణంగా కురిసిందని ఐఎండీ పేర్కొంది. సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉదయం 8.30 నుంచి రాత్రి 8.30 గంటల మధ్య 60 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని చెప్పింది.

రాత్రి 8.30 తర్వాత ఎక్కువ వర్షం కురిసిందని, దీంతో ఇప్పటికే ఉన్న రికార్డు అధిగమించినట్లు జాతీయ వాతావరణ అంచనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఆర్‌కే జెనమణి తెలిపారు. మే నెలలో వాతావరణం పొడిగా ఉంటుంది, సాధారణంగా ఈ నెలలో ఢిల్లీలో గరిష్ఠంగా 30-40 మిల్లీ మీటర్ల వర్షం (24గంటల్లో) నమోదవుతుందని అధికారులు పేర్కొన్నారు. అరేబియా మహాసముద్రంలో ఏర్పడిన తుఫానుకు పాశ్చాత్య అవాంతరాలు తోడవడంతో రికార్డు స్థాయిలో వర్షాపాతం నమోదైందని చెప్పారు. పాలమ్‌లో 36.8, ఎస్‌పీఎస్ మయూర్ విహార్‌లో 39.5, నజాఫ్‌గఢ్‌లో 57 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కొవిడ్ వాలంటీర్లుగా ముందుకు రావాలి : డీఎస్పీ వెంకటేశ్వర్ రెడ్డి

నల్లగొండ, మే 20: సామాజిక బాధ్యత కలిగిన వాసవీ క్లబ్స్ లాంటి సంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు కొవిడ్ వాలంటీర్లుగా పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకురావాలని నల్లగొండ డీఎస్పీ వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. బుధవారం వాసవీ క్లబ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మంచికంటి నర్సయ్య స్మారకార్థం పోలీస్ సిబ్బందికి భోజనం, వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ కరోనా కట్టడి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాటు లాక్ డౌన్ పటిష్ట అమలు కోసం పోలీస్ శాఖ కృషి చేస్తున్నదన్నారు.

అయితే పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వాసవీ క్లబ్స్ లాంటి సంస్థలు, వారి సభ్యులు కొవిడ్ వలంటీర్లుగా ముందుకు రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ముఖ్యంగా కొవిడ్ సోకిన వ్యక్తులు ఇంట్లో, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్న వారు ధైర్యాన్ని కోల్పోకుండా అవగాహన కల్పించాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించేలా సామాజక బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. లాక్ డౌన్ ప్రారంభం అయిన రోజు నుండి వాసవీ క్లబ్స్ అందిస్తున్న సేవలను అభినందించారు. పోలీస్ సిబ్బంది చాలా వరకు లాక్ డౌన్ అమలులో భాగంగా మధ్యాహ్నం భోజనం చేయడానికి సైతం వెళ్లలేని పరిస్థితులలో వాసవీ క్లబ్స్ అందిస్తున్న భోజన సౌకర్యం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ నల్లగొండ గ్రేటర్ అధ్యక్షుడు బాశెట్టి అశోక్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ కోటగిరి రామకృష్ణ, నాయకులు కాసం శేఖర్, ఆర్. ప్రదీప్, తెలుకుంట్ల శ్రీకాంత్, సిఐలు నిగిడాల సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, దుబ్బ అనీల్ కుమార్, ఎస్.ఐ.లు నర్సింహులు, రాజశేఖర్ రెడ్డి, జనగణమన ఉత్సవ సమితి సభ్యులు పోలా జనార్దన్, పోలోజు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల సబ్సిడీని ఒకసారికి పెంచుతూ రైతు అనుకూల చరిత్రాత్మక నిర్ణయం

ప్రకటించిన ప్రభుత్వం డిఏపి ఎరువుపై సబ్సిడీ 140 శాతం పెంపు

హైదరాబాద్ , మే 20: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, డిఏపి, ఇతర పి అండ్ కె ఎరువులకు ఒకసారికి సబ్సిడీని పెంచుతూ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయానికి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి శ్రీ డి.వి.సదానంద గౌడ ఈరోజు ప్రధానమంత్రికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది లక్షలాదిమంది రైతులకు ప్రయోజనం కలిగించనున్నట్టు ఆయన తెలిపారు.

ఫాస్ఫాటిక్, పొటాసిక్ (పి అండ్ కె) ఎరువులను డీ కంట్రోల్ కింద ఉన్నందున తయారీదారులు తమ ఉత్పత్తుల ఎం.ఆర్.పి ధరను నిర్ణయించుకునే అధికారం కలిగి ఉన్నారరు. ఇటీవలి నెలల్లో అంతర్జాతీయంగా డిఏపి వంటి ఎరువుల ధరలు , దాని ముడి పదార్థమైన ఫాస్ఫారిక్ యాసిడ్, అమ్మోనియా, సల్ఫర్‌ల ధరలు సుమారు 60 నుంచి 70 శాతం పెరిగాయి. దీనితో దేశీయంగా వీటి ధరలపై ఒత్తిడి కల్పిస్తోంది. ఎరువుల కంపెనీలు డిఏపి ధరను 1900 రూపాయయల గరిష్ఠ చిల్లర ధర వద్ద అమ్ముతున్నట్టు ఏప్రిల్ లో వార్తలు వచ్చాయి. మార్చినెలతో పోలిస్తే ఇది ప్రతి బ్యాగ్‌కు 700రూపాయల ధర పెరుగుదల కింద లెక్క. అలాగే దేశీయంగా పి అండ్ కె ఎరువుల ధరలు కూడా సుమారు 50 శాతం పెరిగాయి. వ్యవసాయ కార్యకలాపాలకు ఎరువులు కీలకమైనది కావడంతో ధరల పెరగుదల రైతులకు ఇబ్బంది కరంగా మారింది.

దీనిని దృష్టిలో ఉంచుకుని , రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు , వారి కష్టాలను తీర్చేందుకు సకాలంలో , సానుకూల నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన 2021 మే 19న జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో , ప్రధానమంత్రి, పి అండ్ కె ఎరువుల ధరలలో పెరుగుదల ఉండరాదని, ధరల పెరుగుదల భారాన్ని రానున్న ఖరీఫ్ సీజన్ కు ఒక సారి చర్యగా ప్రభుత్వం భరిస్తుందని ,ప్రకటించారు. ప్రస్తుత కోవిడ్ సమయంలో రైతుల కష్టాలు తీర్చేందుకు ఈ చర్య తీసుకున్నట్టు ప్రకటించారు..డిఏపి సబ్సిడీ రేటును బ్యాగ్ కు రూ 511 నుంచి రూ 1211 లకు పెంచారు. అంటే బ్యాగ్‌కు సబ్సిడీ 700 రూపాయలు పెంచారు. దీనితో డిఏపి ఎరువు రైతులకు గత సంవత్సరం నాటి ధర అయిన బ్యాగ్ రూ 1200 ల ధరకే అందుబాటులో ఉండనుంది. డిఏపి ఎరువు సబ్సిడీని 140 శాతం పెంచారు. ఇతర పి అండ్ క ఎరువుల ధరలు కూడా దాదాపు గత ఏడాది ధరకు అందుబాటులో ఉండనున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం అదనంగా 14,775 కోట్ల రూపాయలను సబ్సిడీ కింద ఖర్చుచేయనుంది.

రాజస్థాన్ మహిళల వ్యాపార విజయం!

హైదరాబాద్ , మే 20: గిరిజనుల అభ్యున్నతి లక్ష్యంగా ఏర్పడిన గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య (ట్రైఫెడ్) చేపట్టిన అనేక కార్యక్రమాలు వారి ఆర్థిక దుస్థితిని నివారించడంలో అండగా నిలుస్తున్నాయి. వన్ ధన్ యోజన కింద ఏర్పాటైన స్టార్టప్ కంపెనీలు, చిన్న తరహా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం కనీస మద్దతు ధర పథకం, అటవీ ఉత్పత్తులను సమీకరించే వారికి కనీస మద్దతు ధరను అందించే వస్తు విలువల, మార్కెటింగ్ వ్యవస్థ, ట్రైబల్ గ్రూపులు, క్లస్టర్ల ద్వారా మార్కెటింగ్ సదుపాయం తదితర చర్యలెన్నింటినో ట్రైఫెడ్ చేపడుతూ వస్తోంది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అజమాయిషీలో ట్రైఫెడ్ అమలు చేసే ఇలాంటి కార్యక్రమాలతో గిరిజనులకు సవాళ్ల సమయంలో కూడా ఉపాధి లభిస్తోంది. ఇలాంటి గిరిజన విజయ గాథలకు పశ్చిమ రాజస్థాన్ లోని వన్ ధన్ వికాస్ క్లస్టర్ గ్రూపు ఉదాహరణగా నిలుస్తోంది.

గత సంవత్సర కాలంలో రాజస్థాన్ రాష్ట్రంలో మొత్తం 3,019 వన్ ధన్ వికాస కేంద్రాలు కలసి మొత్తం 189 వన్ వికాస్ కేంద్రాల క్లస్టర్లుగా రూపుదిద్దుకున్నాయి. వీటి ద్వారా దాదాపు 57,292 మంది గిరిజన లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారు. ఇప్పటి వరకూ ఆ రాష్ట్రంలోని మొత్తం 37,259 వన్ ధన్ వికాస కేంద్రాలు 2,224 వన్ ధన్ వికాస కేంద్రాల క్లస్టర్లుగా రూపుదిద్దుకున్నాయి. ఒక్కో క్లస్టరులో 300మంది ఆదివాసీలు ఉంటున్నారు. గత రెండేళ్ల వ్యవధిలో ఈ క్లస్టర్లన్నింటికీ ట్రైఫెడ్ నుంచి ఆమోదం లభించింది.

వీటిలో శ్రీనాథ్ రాజీవికా మగ్వాస్ పేరిట ఏర్పడిన వన్ ధన్ వికాస్ క్లస్టరు సాధించిన విజయాలు ఎంతో అద్భుతమైనవిగా రికార్డులకు ఎక్కాయి.

ఔత్సాహిక గిరిజన మహిళ శ్రీమతి ముగ్లీ బాయ్ నాయకత్వంలో ఏర్పడిన ఈ క్లస్టరు అతి తక్కువ వ్యవధిలోనే వనమూళికలతో తయారైన గులాల్.ను భారీ పరిమాణంలో విక్రయించింది. ఈ క్లస్టరు ద్వారా రూ. 5,80,000 విలువైన అమ్మకాలు జరిగాయి.

ఉదయపూర్ పరిధిలోని ఝదోలీకి చెందిన గిరిజనులు ఆ ప్రాంతపు దట్టమైన అటవీ ప్రాంతాలనుంచి వివిధ రకాల తాజా అటవీ పుష్పాలను సేకరిస్తారు. పలాశ్, కనేర్, రణికా, గేందా పుష్పాలను సేకరిస్తారు. ఇలా సేకరించిన పుష్పాలన్నింటినీ శ్రీనాథ్ వన్ ధన్ వికాస్ క్లస్టరుకు చేరుస్తారు. ఈ పుష్పాలన్నింటినీ పెద్దపెద్ద పాత్రల్లో నింపిన నీటిలో వేసి,..రెండు మూడు గంటలసేపు ఉడికిస్తారు. పుష్పాల సహజమైన రంగు పూర్తిగా నీటికి అబ్బేలా మరిగిస్తారు. తర్వాత రంగు నీళ్లను తీసి వాటికి మొక్క జొన్న పిండిని కలుపుతారు. దీనికి రోజ్ వాటర్ కలిపేసి మొత్తాన్ని గిరిజనులో చూర్ణంగా తయారు చేస్తారు. ఈ దశ అనంతరం బాగా ఎండబెట్టి అవాంచిత పదార్థాలను తొలగించి ఈ చూర్ణాన్ని గులాల్ గా తయారు చేస్తారు. ఇలా శుద్ధి చేసిన ప్రకృతి సిద్ధమైన గులాల్ ను ఆకర్షణీయంగా, గాలి చొరబడని రీతిలో ప్యాక్ చేసి విక్రయిస్తారు. వనమూళికలు, పుష్పాలతో గులాల్ తయారు చేసే ప్రక్రియలో 600మందికి పైగా గిరిజనులు పాలుపంచుకుంటున్నారు. గిరిజనులు తాము ఎంతోకాలంగా పాటిస్తున్న సంప్రదాయాలను, ఆనవాయితీలను కొనసాగిస్తూనే, ఇలా ఔత్సాహిక వ్యాపార ప్రక్రియలో పాలుపంచుకోవడం చక్కని విజయగాథగా నిలిచింది. వన్ ధన్ వికాస్ యోజన అనే పథకం గిరిజనులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచిందనేందుకు ఇది గొప్ప నిదర్శనంగా నిలుస్తుంది.

విలక్షణమైన ఏదైనా ఒక వన్ ధన్ వికాస్ కేంద్రంలో కనీసం 20మంది గిరిజనులు సభ్యులుగా ఉంటారు. ఇలాంటి 15 కేంద్రాలు, ఒక వన్ ధన్ వికాస్ క్లస్టరుగా ఏర్పడుతుంది. ఈ క్లస్టర్లు తన పరిధిలోని వన్ ధన్ వికాస్ కేంద్రాలకు ఆర్థిక సహాయం, జీవనోపాధి, మార్కెట్ అనుసంధానం, వ్యాపార అవకాశాలను కల్పిస్తాయి. దేశంలోని మొత్తం 23 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తులను సమీకరించే దాదాపు 6.67లక్షల గిరిజనులకు ఈ క్లస్టర్లు అనేక అవకాశాలను కల్పిస్తున్నాయి. ఇప్పటివరకూ దాదాపు 50లక్షల మంది గిరిజనులు వన్ ధన్ స్టార్టప్ కంపెనీల ద్వారా ప్రయోజనం పొందారంటే వన్ ధన్ వికాస్ యోజన ఏ మేరకు గిరిజనుల జీవితాలను ప్రభావితం చేస్తోందో తెలుసుకోవచ్చు.

గిరిజన జనాభా జీవనోపాధిని మెరుగుపరచడం, ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోని గిరిజనులకు మెరుగైన జీవితాన్ని అందించడం, లక్ష్యాలుగా ట్రైఫెడ్ పనిచేస్తోంది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ట్రైఫెడ్ అనేక కార్యక్రమాలు చేపడుతూ వస్తోంది. రాబోయే రోజుల్లో వన్ ధన్ వికాస్ యోజన పథకం అమలుతో మరిన్ని గిరిజన విజయ గాథలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక ఉత్పత్తులకు, స్వదేశీ ఉత్పాదనలకే ప్రాధాన్యం, స్వావలంబన లక్ష్యంగా ఆత్మనిర్భర భారత్ వంటి నినాదాల స్ఫూర్తితో గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు గట్టిగా కృషి జరుగుతోంది. గిరిజనుల జీవన పరిస్థితుల సంపూర్ణ పరివర్తనే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

మెదక్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి హరీష్ రావు

మెదక్ , మే 20: మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆస్పత్రిని మంత్రి హరీష్ రావు గురువారం సందర్శించారు. కొవిడ్ బాధితులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లా డుతూ.. జిల్లా ఆస్పత్రిలో 219 రెమ్‌డెసివర్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మెదక్ జిల్లాలో సరిపడ ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పేద ప్రజలు ప్రైవేటు ఆస్పత్రిలో చేరి డబ్బు లు వృథా చేసుకోవద్దు అని సూచించారు.

ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేస్తున్న వైద్య సిబ్బందిని మంత్రి హరీష్ రావు అభినందించారు. నిత్యావసర సరుకుల కోసం వచ్చేవారు ఇంటికి ఒక్కరే బయటకు వచ్చి తీసుకుని వెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ కొరత గురించి మాట్లాడం జరిగిందని, త్వరలోనే వ్యాక్సిన్ అన్ని వయసుల వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ పట్ల అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు మంత్రి హరీష్ రావు ఆదేశాలు జారీ చేశారు.

కోవిడ్ 19 టీకాల తాజా సమాచారం

హైదరాబాద్ , మే 20: కోవిడ్ మీద పోరులో భాగంగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, సోకినవారీ ఆచూకీ కనిపెట్టటం, తగిన చికిత్స అందించటం, వ్యాప్తి నివారణకు తగిన జాగ్రత్తలు పాటింపజేయటం, టీకాలివ్వటం అనే ఐదు అంశాల ప్రాధాన్యంలో భాగంగా టీకాల మీద ప్రత్యేక దృష్టిసారించింది. దేశవ్యాప్త టీకాల కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చేస్తున్న కృషికి అండగా కేంద్రప్రభుత్వం కోవిడ్ టీకాలు ఉచితంగా అందజేస్తోంది.

అదే సమయంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నేరుగా టీకాలు కొనుగోలు చేసుకునే వెసులుబాటు కూడా కల్పించింది.

సరళీకృత మూడో దశ టీకాల కార్యక్రమం మే 1న అమలు కావటం ప్రారంభం కాగా ఈ వ్యూహం కింద కేంద్ర ఔషధ ప్రయోగశాల (సిడిఎల్) ఆమోదం పొందిన టీకా మందు తయారీదారులనుంచి 50% మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొని ఇంతకు ముందు లాగానే రాష్ట్రాలకు ఉచితంగా అందజేస్తుంది.

భారత ప్రభుత్వం ఇప్పటిదాకా ఉచితంగానూ, రాష్ట్రాల ప్రత్యక్ష కొనుగోలు ద్వారా ఇప్పటిదాకా 21కోట్లకు పైగా టీకాలు (21,07,31,130) రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు పంపింది. ఇందులో మొత్తం వాడకం (వృధాతో సహా) 19,09,60,575 డోసులుగా ఈ ఉదయం 8 గంటలకు అందిన సమాచారం ప్రకారం తెలుస్తోంది.

దాదాపు 2 కోట్ల (1,97,70,555) కోవిడ్ టీకా డోసులు ఇంకా ప్రజలకు ఇవ్వటానికి వీలుగా రాష్ట్రాల దగ్గర అందుబాటులో ఉన్నాయి.అంతే కాకుండా దాదాపు 26 లక్షల (25,98,760) టీకా డోసులు పంపే ప్రయత్నం సాగుతోంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు త్వరలోనే ఈ డోసులు అందుకుంటాయి.

యధేచ్ఛగా వాహనాలతో రోడ్లపైకి!

హైదరాబాద్ , మే 20: తెలంగాణలో కరోనా ఉద్ధృతి నేపథ్యంలో లాక్ డౌన్ కొనసాగుతున్నా? లాక్ డౌన్ రూల్స్ ఉల్లంఘించి కొంత మంది ప్రజలు ఇంకా రోడ్ల మీద తిరుగుతున్న